RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక













ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 130 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | మంగళవారం - 30 - జూన్ - 2026 | వెల రూ. 5 /-


# సీఎం రేవంత్ సభ రద్దు



- భారీ వర్షాల కారణంగా మధిర సభ రద్దు
- సీఎం రేవంత్ సభను హైదరాబాద్‌కు మార్చిన ప్రభుత్వం
- శిల్పకళా వేదికలో 'రైతు భరోసా పంపిణీ సదస్సు'
- మంగళవారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం రైతు వేదికల నుంచి వర్చువల్‌గా రైతుల భాగస్వామ్యం

## భారీ వర్షాల ఎఫెక్ట్..



**నేటి శుభోదయ, ఖమ్మం :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు ప్రభుత్వ కార్యక్రమాలపైనా ప్రభావం చూపుతున్నాయి. ఖమ్మం జిల్లా మధిరలో మంగళవారం జరగాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రైతు ఆశీర్వాద సభ'ను చివరి నిమిషంలో రద్దు చేశారు. వర్షాల కారణంగా సభను హైదరాబాద్‌కు మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మధిర నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా ....

2

## బంగారం కొనుగోళ్లు తగ్గించారు..

### - ప్రజలకు మోదీ ధన్యవాదాలు

- బంగారం కొనుగోళ్లు, ఇంధన వాడకం తగ్గించినందుకు ప్రజలకు మోదీ ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రధాని చేసిన విజ్ఞప్తికి అద్భుత స్పందన
- సీషెల్స్ పర్యటన నుంచే 135వ మన్ కీ బాత్‌లో ప్రసంగించిన ప్రధాని
- ప్రజల ఐక్యత అంతర్జాతీయ వేదికపై దేశానికి బలమని వ్యాఖ్య



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం దృష్ట్యా తాను చేసిన విజ్ఞప్తికి స్పందించి, బంగారు కొనుగోళ్లు తగ్గించడంతో పాటు ఇంధనాన్ని పొదుపు చేసిన భారతీయులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ సంక్షోభ సమయంలో ప్రజలు కనబరిచిన ఈ సహకారం దేశ ఐక్యతకు, శక్తికి నిదర్శనమని కొనియాడారు. ప్రస్తుతం సీషెల్స్ పర్యటనలో ఉన్న ప్రధాని, అక్కడి నుండే ఈ కార్యక్రమం ద్వారా దేశప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనేక కుటుంబాలు నూతన బంగారు ఆభరణాల కొనుగోళ్లకు దూరంగా ఉండి, వివాహ వేడుకలకు పాత బంగారాన్నే పునర్వినియోగించడం అభినందనీయమన్నారు. అలాగే, అనేకమంది తమ విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవడం, కార్‌పూలింగ్ పాటించడం మరియు మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను ఆశ్రయించడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేశారని ప్రశంసించారు. ఈ సామూహిక కృషి అంతర్జాతీయ వేదికపై భారతదేశ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు.

## హైదరాబాద్‌కు రెండు గ్రోత్ ఇంజన్లు..

### - ఒకవైపు పశ్చిమం, మరోవైపు దక్షిణం

- హైదరాబాద్ అభివృద్ధికి రెండు కీలక కారిడార్లుగా వెస్ట్ హైదరాబాద్, భారత్ ఫ్యూచర్ సిటీ
- వెస్ట్ హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఆకాశహర్మ్యాల నిర్మాణం
- దక్షిణాన ఫ్యూచర్ సిటీని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేవంత్ ప్రభుత్వం
- ఫార్మా సిటీ భూములపైనే ఫ్యూచర్ సిటీ అంటూ బీఆర్ఎస్ ఆరోపణలు
- ఇది పోటీ కాదని, నగరం సామర్థ్యాన్ని పెంచే పరిణామమని నిపుణుల విశ్లేషణ

2




## ప్రిన్సిపాల్‌పై దాడి..

### నిజామాబాద్ బీజేపీ నేత బాలు అరెస్ట్



- దాడి ఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు
- నమాజ్ నేర్పుతున్నారని బీజేపీ ఆరోపణ.. స్కూల్ యాజమాన్యం ఖండన
- బీజేపీ నేతపై కేసు.. స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌పై కౌంటర్ కేసు నమోదు
- ఉర్దూ గొప్ప సంస్కృతి అని, దాన్ని ఆపలేరని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి వ్యాఖ్య

▸▸2

## బంగాళాఖాతంలో భారత్‌కు డబుల్ టెన్షన్..

### చైనా, పాక్‌ల కొత్త వ్యూహం!

- బంగాళాఖాతంలో పాకిస్థాన్ అత్యాధునిక జలాంతర్గామి పీఎన్ఎస్ హ్యాంగోర్ సంచారం
- చైనా నిర్మించిన ఈ సబ్‌మెరైన్ వారాలపాటు నీటి అడుగున ఉండగలదు
- బంగ్లాదేశ్‌లోనూ చైనా నిర్మించిన బీఎన్ఎస్ పెకువా నేవల్ బేస్
- ఈ బేస్ పాక్, చైనా సబ్‌మెరైన్‌లకు లాజిస్టిక్స్ హబ్‌గా మారే ప్రమాదం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** బంగాళాఖాతంలో భారత నౌకాదళానికి కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. పాకిస్థాన్ నౌకాదళంలోకి కొత్తగా చేరిన అత్యాధునిక సబ్‌మెరైన్ 'పీఎన్ఎస్ హ్యాంగోర్' ఈ ప్రాంతంలో సంచరించడం, అదే సమయంలో బంగ్లాదేశ్‌లో చైనా నిర్మించిన 'బీఎన్ఎస్ పెకువా' నౌకా స్థావరం సిద్ధమవడం భారత్‌కు భద్రతా పరంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ రెండు పరిణామాలు కలిసి భారత తూర్పు తీరంలో వ్యూహాత్మక ఒత్తిడిని పెంచుతున్నాయి. చైనా సహకారంతో నిర్మించిన పీఎన్ఎస్ హ్యాంగోర్, పాకిస్తాన్‌కు అప్పగించిన 8 జలాంతర్గాములలో మొదటిది. ఇందులో ఉన్న ఎయిర్-ఇండిపెండెంట్..

2



## వాణిజ్య వినియోగదారులకు ఊరట..

### పెట్రోల్, డీజిల్ పై ఆంక్షలు ఎత్తివేత



- పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై తాత్కాలిక ఆంక్షలను ఎత్తివేసిన కేంద్రం
- జులై 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానున్నట్లు ప్రకటన
- ఇంధన సరఫరాలు స్థిరపడటంతో ప్రభుత్వ నిర్ణయం
- వాణిజ్య, పారిశ్రామిక సంస్థలకు పెద్ద ఊరట
- పీఎన్‌జీ వాడకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమని స్పష్టీకరణ

▸▸2

## మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు

### - మంత్రి పొంగులేటి

- మూసీ ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసం అంశాలపై పొంగులేటి సమీక్ష
- ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆదేశం
- భూములు కోల్పోయే రైతులకు పరిహారం, పునరావాసం కల్పిస్తామని వెల్లడి

▸▸2



## ఐటీఆర్ నుంచి ఆధార్, క్రెడిట్ కార్డుల వరకు..

### - జులై 1 నుంచి కొత్త రూల్స్



**నేటి శుభోదయ, హైదరాబాద్:** కొత్త నెల ప్రారంభం కానుందంటే ఆర్థికంగా కొన్ని కీలక మార్పులు జరిగే అవకాశం ఉంటుంది. డబ్బు, బ్యాంకింగ్, పన్నులు, క్రెడిట్ కార్డులకు సంబంధించి ఏదో అప్‌డేట్ ఉంటూ ఉంటుంది. ఈ క్రమంలో జులై 1 నుంచి ఆధార్ నుంచి పాస్‌పోర్ట్, ఐటీఆర్ నుంచి క్రెడిట్ కార్డుల వరకు పలు కొత్త మార్పులు అమల్లోకి రానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నులు జులై 31లోపు దాఖలు చేయాలి. ఐటీఆర్-1, ఐటీఆర్-2 దాఖలు చేసే వారికి ఈ గడువు వర్తిస్తుం ది. ఆలస్యమైతే జరిమానా పడే అవకాశం ఉంది. .

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి

### - బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

- రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని నితిన్ నబిన్ ధీమా
- యువతకు ఇచ్చిన హామీలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శ
- స్టార్టప్‌లతో యువత ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారని వెల్లడి
- నిర్ణయాత్మక నాయకత్వంతోనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్న బీజేపీ చీఫ్

2





# సీఎం రేవంత్ సభ రద్దు

## - భారీ వర్షాల ఎఫెక్ట్..

**మొదటిపేజీ తరువాయి..**
హాజరుకావాల్సి ఉంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సభను రద్దు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సభను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని 'రైతు భరోసా పంపిణీ సదస్సు'గా నిర్వహించనున్నారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని మంత్రులు, ఉన్నతాధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు ఇందులో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల్లోని రైతు వేదికల ద్వారా డిజిటల్, వర్చువల్ విధానంలో సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించనున్నారు.

# హైదరాబాద్‌కు రెండు గ్రోత్ ఇంజన్లు..

## ఒకవైపు పశ్చిమం, మరోవైపు దక్షిణం

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ మహానగరం తన ఆర్థిక, రియల్ ఎస్టేట్ సామర్థ్యాన్ని రెండు కీలక కారిడార్ల ద్వారా విస్తరించుకుంటోంది. ఇప్పటికే తిరుగులేని వ్యాపార, సంపద కేంద్రంగా నిలిచిన పశ్చిమ హైదరాబాద్ ఒకవైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుండగా, దానికి దీటుగా దక్షిణాన 'భారత్ ఫ్యూచర్ సిటీ' పేరుతో మరో కొత్త అధ్యాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ రెండు కారిడార్లు పరస్పరం పోటీ పడకుండా, నగరం భవిష్యత్ అభివృద్ధికి రెండు చోదక శక్తులుగా (గ్రోత్ ఇంజన్లు) పనిచేస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**సంపద కారిడార్‌గా పశ్చిమ హైదరాబాద్**
గత రెండు దశాబ్దాలుగా హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, నియోపోలిస్ వంటి ప్రాంతాలతో కూడిన పశ్చిమ హైదరాబాద్.. నగరం రూపురేఖలను మార్చేసింది. గ్లోబల్ కంపెనీలు, గ్రేడ్–ఏ ఆఫీస్ స్పేస్‌లు, ప్రీమియం నివాస ప్రాజెక్టులతో ఈ ప్రాంతం హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన రియల్ ఎస్టేట్ మార్కెట్‌గా నిలబెట్టింది. ప్రస్తుతం కోకాపేట, నియోపోలిస్, ఉస్మాన్ నగర్ వంటి ప్రాంతాల్లో 60 నుంచి 70 అంతస్తుల ఆకాశహర్మ్యాల నిర్మాణానికి అనుమతులు లభించడంతో ఇక్కడ అభివృద్ధి నిరంతరాయంగా సాగుతోంది.

**రూపుదిద్దుకుంటున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'**
మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం హైదరాబాద్‌కు నాలుగో నగరంగా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించింది. రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు మండలం మీర్ఖాన్‌పేటలో జూన్ 10, 2026న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (FCDA) ప్రధాన కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి దక్షిణంగా, శ్రీశైలం–నాగార్జునసాగర్ జాతీయ రహదారుల మధ్య సుమారు 30,000 ఎకరాల్లో ఈ నగరాన్ని నిర్మించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు వంటి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, దేశంలోనే తొలి నెట్–జీరో స్మార్ట్ సిటీగా దీనిని తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెబుతోంది. డిసెంబర్ 2026 నాటికి సింగపూర్‌కు చెందిన డీపీ ఆర్కిటెక్ట్స్ సంస్థ దీని మాస్టర్ ప్లాన్‌ను పూర్తి చేయనుంది.

**రాజకీయ వివాదం..**
అయితే, ఈ ప్రాజెక్టుపై రాజకీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'ఫార్మా సిటీ'ని రద్దు చేసి, అక్కడి భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 'ఫ్యూచర్ సిటీ' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను ప్రభుత్వం ఖండించింది. రైతులకు నష్టం జరగకుండా చూస్తామని, ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**నిపుణుల విశ్లేషణ**
ఈ పరిణామాలపై జీహెచ్ఆర్ ఇన్ఫ్రా మార్కెటింగ్ హెడ్, లగ్జరీ రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు సురేష్ చింతోజు తన విశ్లేషణను అందించారు. "ఇది ఒక కారిడార్ స్థానంలో మరొకటి రావడం కాదు. హైదరాబాద్ తన అభివృద్ధి సామర్థ్యాన్ని విస్తరించుకోవడం. బలమైన నగరాలు ఒకేచోట కాకుండా బహుళ ఆర్థిక కేంద్రాలను సృష్టించుకుంటాయి. వెస్ట్ హైదరాబాద్ ఇప్పటికే సంపద కారిడార్‌గా స్థిరపడగా, ఫ్యూచర్ సిటీ తదుపరి గ్రోత్ యాక్సిస్‌గా మారవచ్చు. ఈ రెండు కలిసి హైదరాబాద్ తర్వాతి దశ అభివృద్ధిని నిర్దేశిస్తాయి" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ డ్యూయల్ గ్రోత్ విధానం ప్రీమియం రెసిడెన్షియల్, కమర్షియల్ రంగాలను మరింత విస్తరిస్తుందని, హెచ్ఎన్ఐ, ఎన్నారై పెట్టుబడిదారులను ఆకర్షిస్తుందని ఆయన అంచనా వేశారు.

మొత్తంమీద, పశ్చిమ హైదరాబాద్ తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటుండగా, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ప్రణాళిక, మౌలిక సదుపాయాల కల్పన దశలో ఉంది. ఈ రెండు కారిడార్లు కలిసి హైదరాబాద్‌ను భవిష్యత్తుకు సిద్ధం చేస్తూ, నగరాన్ని దీర్ఘకాలిక ఆర్థిక ప్రగతి పథంలో నడిపించనున్నాయి

# బంగాళాఖాతంలో భారత్‌కు డబుల్ టెన్షన్..

## చైనా, పాక్‌ల కొత్త వ్యూహం!

**మొదటిపేజీ తరువాయి..**
ప్రొపల్షన్ (AIP) వ్యవస్థ వల్ల, బ్యాటరీలను రీఛార్జ్ చేయడానికి ఉపరితలానికి రాకుండానే మూడు వారాల పాటు నీటి అడుగున ఉండగలదు. ఇటీవల కరాచీలో నౌకాదళంలో చేరిన ఈ సబ్‌మెరైన్, శ్రీలంకలోని కొలంబోను సందర్శించి బంగాళాఖాతంలోకి తిరిగి వచ్చింది. మరోవైపు, బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్ సమీపంలో చైనా నిర్మించిన బీఎన్ఎస్ పెకువా నౌకా స్థావరం కూడా ఆందోళనలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ స్థావరంలో 8 యుద్ధ నౌకలు, 6 జలాంతర్గాములను నిలిపే సామర్థ్యం ఉంది. బంగ్లాదేశ్ వద్ద కేవలం రెండు సబ్‌మెరైన్‌లే ఉన్న నేపథ్యంలో, ఈ స్థావరాన్ని చైనా, దాని మిత్ర దేశాల నౌకలు ఉపయోగించుకుంటాయని స్పష్టమవుతోంది. ఈ బేస్ చైనా, పాక్ సబ్‌మెరైన్‌లకు లాజిస్టిక్స్ హబ్‌గా మారే ప్రమాదం ఉందని రక్షణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ స్థావరం వ్యూహాత్మకంగా అండమాన్ నికోబార్ దీవులకు సుమారు 1,000 కిలోమీటర్ల దూరంలో, భారత తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నం నుంచి కూడా దాదాపు అంతే దూరంలో ఉండటం గమనార్హం. బంగాళాఖాతంలో చైనా నౌకల కదలికలను ఎదుర్కోవడానికి భారత్ వద్ద శక్తిమంతమైన నిఘా వ్యవస్థ ఉన్నప్పటికీ, పొరుగు దేశాల స్థావరాలను ఉపయోగించుకుంటూ పాక్, చైనా జలాంతర్గాములు ఇంత సమీపంలో సంచరించడం తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది.

# ప్రిన్సిపాల్‌పై దాడి.. నిజామాబాద్ బీజేపీ నేత బాలు అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి..** స్కూల్‌లో ఉర్దూ బోధించడంపై చెలరేగిన వివాదం తీవ్రరూపం దాల్చింది. ప్రిన్సిపాల్‌పై దాడి చేసినందుకు గాను నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు మందుల బాలును సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై తీవ్ర దుమారం రేగడంతో పోలీసులపై ఒత్తిడి పెరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డికి చెందినదిగా చెబుతున్న అంకాపూర్‌లోని ఒక గెస్ట్ హౌస్‌లో ఉన్న బాలును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో బాలు, అతని మద్దతుదారులు పోలీసులను ప్రతిఘటించడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు బాలును బలవంతంగా వాహనంలోకి ఎక్కించి తీసుకెళ్లారు. వివరాల్లోకి వెళితే, జూన్ 27న ఆర్మూర్‌లోని భారత్ చంద్ర స్కూల్ ప్రిన్సిపాల్ అమెర్ ఖాన్‌పై మందుల బాలు, అతని మద్దతుదారులు దాడి చేశారు. స్కూల్‌లో ఉర్దూ బోధించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక పోలీస్ అధికారి సమక్షంలోనే బాలు ప్రిన్సిపాల్‌ను చెంపపై కొట్టడం, దుర్భాషలాడటం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో పోలీసుల తీరుపై, బీజేపీ నేత తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఉర్దూతో పాటు విద్యార్థులకు నమాజ్ వంటి మతపరమైన పద్ధతులు నేర్పుతున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను స్కూల్ యాజమాన్యం ఖండించింది. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఉర్దూను రెండో భాషగా ప్రవేశపెట్టాలని యాజమాన్యం నిర్ణయించిందని స్కూల్ కరస్పాండెంట్ మల్లయ్య వివరించారు. ఈ ఘటనపై స్కూల్ కరస్పాండెంట్ మల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు బాలుపై స్కూల్లోకి నేరపూరిత చొరబాటు, దాడి, ఇతర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అదే సమయంలో, ఆర్మూర్ తహసీల్దార్ సత్యనారాయణ.. స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌పై వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారంటూ కౌంటర్ కేసు నమోదు చేయడం గమనార్హం. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి స్పందిస్తూ, ఉర్దూ ఒక గొప్ప భాష అని, తెలంగాణ చరిత్ర, సంస్కృతిలో భాగమని అన్నారు. దాన్ని అడ్డుకునే హక్కు బీజేపీకి లేదని ఆమె వ్యాఖ్యానించారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి

## - బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

**మొదటిపేజీ తరువాయి..**
హనుతెలంగాణ సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, 'డబుల్ ఇంజిన్ సర్కార్' వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నేడు ఘట్‌కేసర్ సమీపంలో జరిగిన 'వికసిత్ భారత్ స్టూడెంట్ కాంక్లేవ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నితిన్ నబిన్ మాట్లాడుతూ.. "ప్రస్తుత యువతరం (Gen Z) దేశ వ్యతిరేక ఆలోచనలతో కాకుండా, దేశ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. కొందరు క్రీడల్లో, మరి కొందరు స్టార్టప్‌లతో తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును నిర్మిస్తున్నారు. దేశంలో 2.25 లక్షల మంది యువత స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగ సృష్టికర్తలుగా మారారు" అని అన్నారు. దేశ రాజ్యాంగాన్ని, సంస్కృతిని ప్రశ్నించేవారు నిజమైన యువతరం కాదని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే దేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు, 125కు పైగా యునికార్న్‌లు ఆవిర్భవించాయని తెలిపారు. "నేటి యువత ఉద్యోగాలు సృష్టించే వారిగా మారుతున్నారు. వారి ఆవిష్కరణలు, సామర్థ్యాలు దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి" అని వివరించారు. యువత రాజకీయాల్లోకి రావాలని, స్పష్టమైన లక్ష్యంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై నితిన్ నబిన్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర యువతకు ఉపాధి, అభివృద్ధి వంటి కీలక హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ యువతలో అపారమైన ప్రతిభ, నైపుణ్యం ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిర్ణయాత్మక నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆయన బీహార్ అనుభవాన్ని పంచుకున్నారు. "2005లో బీహార్‌లో మా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటికే చాలాకాలంగా ఉన్న డీజీపీనే కొనసాగించారు. అయితే, నాయకత్వం మారడంతో అదే డీజీపీ ఒకటిన్నర సంవత్సరాల్లో బీహార్‌లో శాంతిభద్రతలను అదుపులోకి తెచ్చారు. దీన్నిబట్టి సమర్థవంతమైన నాయకత్వం ఉంటే వ్యవస్థ ఎంతలా మారుతుందో అర్థం చేసుకోవచ్చు" అని ఉదహరించారు. సోషల్ మీడియా వాడకం పెరగడంతో ప్రజల్లో చైతన్యం పెరిగిందని, నాయకులు ఇచ్చిన హామీలను ప్రజలు గుర్తుంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాణిజ్య వినియోగదారులకు ఊరట..

# పెట్రోల్, డీజిల్ పై ఆంక్షలు ఎత్తివేత


**మొదటిపేజీ తరువాయి..** కేంద్ర ప్రభుత్వం వాణిజ్య వినియోగదారులకు పెద్ద ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ రిటైల్ అమ్మకాలపై విధించిన తాత్కాలిక ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. జులై 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానున్నట్లు సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో పారిశ్రామిక, సంస్థాగత, రవాణా రంగాలకు చెందిన సంస్థలు ఎలాంటి పరిమితులు లేకుండా నేరుగా రిటైల్ బంకుల నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేసేందుకు మార్గం సుగమమైంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధి మీదుగా ఇంధన సరఫరాలకు అంతరాయం కలగవచ్చన్న ఆందోళనలతో, ఈ ఏడాది జూన్ 12న కేంద్రం ముందుజాగ్రత్త చర్యగా ఈ ఆంక్షలను విధించింది. దీనికి తోడు, బల్క్, రిటైల్ డీజిల్ ధరల మధ్య లీటర్‌కు సుమారు రూ.40 వ్యత్యాసం ఉండటంతో అనేక వాణిజ్య సంస్థలు రిటైల్ బంకుల వైపు మళ్లాయి. ఈ నేపథ్యంలో ఇంధన సరఫరాను కాపాడేందుకు వాణిజ్య సంస్థలు బంకుల నుంచి నేరుగా ఇంధనం కొనడాన్ని నిషేధించడంతో పాటు, డీజిల్ కొనుగోళ్లపై రోజుకు 200 లీటర్ల పరిమితి విధించారు. ప్రస్తుతం ఇంధన సరఫరాలు క్రమంగా



స్థిరపడుతుండటంతో ప్రభుత్వం ఆంక్షలను దశలవారీగా సడలిస్తోంది. ఇటీవలే హోటళ్లు, రెస్టారెంట్లకు వాణిజ్య ఎల్పీజీ సరఫరాను కూడా సాధారణ స్థితికి పునరుద్ధరించింది. అయితే, ఇప్పటికే పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ)కి మారిన వినియోగదారులను తిరిగి ఎల్పీజీ వాడకానికి అనుమతించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పీఎన్‌జీ వినియోగాన్ని ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తేల్చిచెప్పింది.

# మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు : మంత్రి పొంగులేటి

**మొదటిపేజీ తరువాయి..** మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగనీయబోమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణ, పునరావాసం అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి... మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకుని భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం, పునరావాసం అందించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరం మరింత అందంగా మారాలని, విస్తృతంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రాజెక్టు వల్ల ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన



హామీ ఇచ్చారు.

# సీతారాముల కళ్యాణం చూపిన గాయనీమణులు

**ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ :**
ఎప్పుడో 65 ఏళ్ల నాటి పాట.నాటికీ నేటికీ వన్నె తరగని తెలుగువారి ఆస్తిగా నిల్చిన ఆణిముత్యమంటి గీతం.1961 లో విడుదలైన సీతారాముల కళ్యాణం చిత్రానికి సముద్రాల రాఘవాచార్య నాల్గు చరణాలతో పద రచన చేయగా గాలిపెంచల నరసింహారావు అద్భుతంగా స్వరకల్పన చేసిన 'శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దము రారండీ'గీతాన్ని గానకోకిల పి.సుశీల ఆలపించగా బృందం కోరస్ అందించిన అజరామర గీతం తెలుగు నాట మార్మోగి అత్యంత ప్రసిద్ధి గాంచింది.ఎక్కడ పెళ్లి జరిగినా పెళ్లి పందిల్లలో ఈ గ్రాంఫోన్ రికార్డే పదే పదే వినిపించేది. తర్వాతి కాలంలో పెళ్లికి సంబంధించిన పాటలు ఎన్ని వచ్చినీ నేటికీ ఈ పాట ప్రాధాన్యత ఏమాత్రం చెక్కు చెదరలేదు .అంతగా పి.సుశీల బృందం ఈ పాటకు చిరస్థాయి జీవం కల్పించారు.అటువంటి మధుర గీతాన్ని ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా స్వరాజ్ ఈవెంట్ లో ఖమ్మంకు చెందిన వంజా మాలతి నాయుడు, కీర్తన, స్నేహ, శకుంతల, పావని, మాధవి, కొత్తగూడెం భద్రాద్రి జిల్లాకు చెందిన దేవమణి,లక్కీ స్వరూప,మహబూబాబాద్ గాయని వేద ఆలపించారు. ఈ తొమ్మిది మంది గాయనీమణుల ప్రదర్శన ప్రేక్షకులు అభినందనలందుకొంది.వీరంతా ఏకరూప వస్త్రధారణతో వేదికపై కనిపించడం ఆకర్షణీయంగా మారింది. కళ్యాణాన్ని చూసిన అనుభూతిని గాయనీమణులు కలిగించారని,కార్యక్రమానికి ఈ పాట హైలైట్ గా నిలిచిం





దని ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు.

# గుంతల్లో నిలిచిన నీరు..

## ప్రయాణికులు, విద్యార్థుల అవస్థలు



**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :**
సిరికొండ మండలం లో నిన్న కురిసిన వర్షానికి చిన్న వాల్గోట్–సిరికొండ బైపాస్ రోడ్డులోని గుంతల్లో నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు భయాందోళనతో ప్రయాణిస్తున్నారు. ఇదే మార్గంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ముఖ్యంగా సైకిల్ పై వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రోడ్డును ప్రయాణానికి అనువుగా మార్చాలని ప్రయాణికులు, విద్యార్థులు కోరుతున్నారు.

# పరవశింపజేసిన మధుర స్వరాలు

**ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ :**
స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన స్వరాజ్ మధుర స్వరాలు ఆద్యంతం ప్రేక్షకులను పరవశింపజేసింది. గాయకులు ఆలపించిన బరువైన మధుర గీతాలు ఎంతగానో కట్టిపడేశాయి. గాయకులు వీవీ రెడ్డి,కీర్తన పాడిన హాయి హాయిగా ఆమని సాగే,వేదం నాదం మోదం అన్నీ నీలో చూశానే గీతాలు సంగీత ప్రియులను అలరించాయి. నన్ను ఎవరో తాకిరి, నా కంటి పాపలో నిలిచిపోరా వంటి ఆ పాత మధురాలను మాలతినాయుడు,మోహనకృష్ణ







మధురంగా వినిపించి ఆకట్టుకున్నారు. వేదం అణువణువున నాదం గీతాన్ని మాలతినాయుడు,శంకర్ హృద్యంగా ఆలపించారు.సంగీత సాహిత్య సమలంకృతే క్లాసికల్ గీతాన్ని లక్ష్మీ నారాయణచార్యులు, మాలతినాయుడు రంజింపజేశారు.బాలు స్వరాలు వసంత్,మాలతినాయుడు పాడిన హిందీ గీతాలకూ ప్రేక్షకుల స్పందన లభించింది.భౌమిక్ సాయి ఎనర్జిటిక్ సోలో సాంగ్ తో హుషారు నింపారు. కుటుంబరావు పాడిన సోలో, యుగళగీతాలు ప్రశంసలు పొందాయి. దేవమణి, శకుంతల, పావని, మాధవి గీతాలు మెప్పు పొందాయి.

# ట్రాక్టర్లకు పట్టీలు తప్పనిసరి.. లేదంటే కేసులు

## : సిరికొండ ఎస్ఐ రామ కృష్ణ



**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :**
సిరికొండ మండలంలో వర్షాకాలం నేపథ్యంలో రైతులు దుక్కి దున్ని నాట్ల పనులు ప్రారంభించినందున ట్రాక్టర్లతో కేజీ వీళ్లను రోడ్డుపై తీసుకెళ్లే సమయంలో తప్పనిసరిగా కేజీ వీల్‌పట్టీలు ఏర్పాటు చేసుకొని రోడ్డు పైకి రావాలని సిరికొండ ఎస్ఐ రామకృష్ణ సూచించారు. నిబంధనలు పాటించని ట్రాక్టర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుని ట్రాక్టర్లను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రోడ్డు భద్రతను కాపాడటానికి మరియు తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండటానికి ఈ క్రింది జాగ్రత్తలు తప్పక పాటించాలిరాత్రి వేళల్లో రిఫ్లెక్టర్లు వర్షాకాలంలో చీకటి త్వరగా పడుతుంది మరియు మబ్బుల వల్ల వెలుతురు తక్కువగా ఉంటుంది. కాబట్టి ట్రాక్టర్ వెనుక భాగంలో మరియు కేజీ వీల్స్ పై తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు లేదా రిఫ్లెక్టర్లను అమర్చాలి. దీనివల్ల వెనుక వచ్చే వాహనాలకు ట్రాక్టర్ సులభంగా కనిపిస్తుంది పొలం నుండి రోడ్డుపైకి వచ్చేటప్పుడు టైర్లకు లేదా కేజీ వీల్స్‌కు ఉన్న బురదను వీలైనంత వరకు అక్కడే శుభ్రం చేసుకోవాలి. రోడ్డుపై పడే బురద వల్ల టూ–వీలర్స్, ఇతర వాహనాలు జారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.కేజీ వీల్స్ వేసినప్పుడు ట్రాక్టర్ వేగాన్ని చాలా అదుపులో ఉంచాలి. ముఖ్యంగా మలుపుల వద్ద మరియు తడి రోడ్లపై బ్రేకులు వేస్తే వాహనం త్వరగా ఆగదు, కాబట్టి వేగ పరిమితి పాటించడం ముఖ్యం.వర్షం పడుతున్నప్పుడు లేదా పొగమంచు ఉన్నప్పుడు హెడ్ లైట్లు, టెయిల్ లైట్లు మరియు ఇండికేటర్లు ఖచ్చితంగా పనిచేసేలా చూసుకోవాలి. ట్రాక్టర్ నడిపే వ్యక్తికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. అలాగే వాహనానికి సంబంధించిన పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండటం చట్టరీత్యా అవసరం. కాబట్టి అందరూ అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు.

# రూ.90 వేల కోట్లతో రాష్ట్రంలో మౌలిక వసతుల విప్లవం

**ఖమ్మం, నల్గొండ, నేటి శుభోదయ :**
నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క ప్రసంగించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలతో ముందుకు సాగుతోందన్నారు.రాష్ట్ర చరిత్రలోనే తొలి సారిగా రూ.13 వేల కోట్లతో రహదారుల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం తెలంగాణ అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు.రహదారులు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులు, కేంద్ర–రాష్ట్ర భాగస్వామ్య పథకాల ద్వారా మొత్తం రూ.90 వేల కోట్లతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నాంది పలుకుతోందని తెలిపారు. ఈ పెట్టుబడులు తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామిక విస్తరణకు, ఉపాధి అవకాశాల పెరుగుదలకు బలమైన పునాదులు వేస్తాయన్నారు.రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణ కార్యక్రమాలు వేగంగా ప్రారంభమవుతున్నాయని, ఇది తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో కీలక ఘట్టమని కొనియాడారు.నల్గొండ, ఖమ్మం జిల్లాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్లిష్ట పరిస్థితుల్లోనూ పార్టీకి అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేస్తూ, గత ప్రభుత్వంలో వేధింపులు, అక్రమ కేసులు ఎదురైనా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన నాయకులు, కార్యకర్తల విశ్వాసానికి ప్రజా ప్రభుత్వం అభివృద్ధితోనే ప్రతిఫలం చెల్లిస్తోందన్నారు. అందుకే ఈ రెండు జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ, డిండి, నక్కలగండి వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుందన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో ఈ ప్రాజెక్టులకు అవసరమైన నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే వాటిని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వం అధికార అహంకారంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది, ప్రజా ప్రభుత్వం మాత్రం ప్రజల అవసరాలు, సంక్షేమమే కేంద్రంగా పాలన సాగిస్తోందన్నారు. ప్రజల జీవితాల్లో గుణాత్మక





మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలని రూ.5 లక్షల ఆర్థిక సాయంతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లతో భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు .అదేవిధంగా కోటి మందికి పైగా కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ, 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు.నల్గొండ, ఖమ్మం జిల్లాల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలే ప్రభుత్వ ఎజెండా ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అనే లక్ష్యంతో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, ప్రజల ఆశీర్వాదం, సహకారంతో సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు.

# చిట్టిగిద్దలో రూ.15 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**వికారాబాద్, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా నవాబ్పేట మండలంలోని చిట్టిగిద్ద గ్రామంలో భారతీయ జనతా పార్టీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కేటాయించిన రూ.15 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేపీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం శంకుస్థాపన చేశారు.గ్రామ అభివృద్ధి దిశగా ఈ రహదారి పనులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం, నాయకుల సమన్వయం కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి. శ్రీధర్, ఉప సర్పంచ్ కె. అనసూజ, వార్డు సభ్యులు, నవపేట మండల బీజేపీ అధ్యక్షుడు చంద్రకాంత్, ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ పి. శ్రీకాంత్ రెడ్డి, అర్జున్, శ్రీనివాస్, పి. జైపాల్ రెడ్డి, గలయ్య, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు, పద్మారావు, శేఖర్ రెడ్డి, గోపాల్, భీమిరెడ్డి, మణికంఠ రెడ్డి, శేఖర్, పాండు, దుర్గయ్య, లక్ష్మణ్, శివచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## ఆదిలాబాద్ నుంచి జోగులాంబ పుణ్య క్షేత్రానికి విజయ సంకల్ప యాత్ర





**ఖమ్మం, నేటి శుభోదయ :** విజయ సంకల్ప యాత్ర 101 కార్ల ర్యాలీ ఆదిలాబాద్ నుండి జోగులాంబ గద్వాల అమ్మ వారి గుడి అలంపూర్ వరకు తలపెట్టిన కార్యక్రమానికి విజయవంతం చేయడానికి, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల అమలు పరచుటలో భాగంగా కేకే కమిటీని నియమించిన దాని ఆచరణ లో పెట్టిన విషయంకు కృతజ్ఞత తెలుపుటలో 33 జిల్లాల నుండి తరలివస్తున్న ఉద్యమకారులలో భాగంగా ఖమ్మం నుండి 10 కార్లలో పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య జండా ఊపి కార్ల ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా కె వి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ ర్యాలీని ప్రారంభించి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు లో కీలకపాత్ర పోషించినటువంటి తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వ విస్మరించిందని ఈ ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సుదీర్ఘకాలం తర్వాత ప్రభుత్వాం మేనిఫెస్టోలో పెట్టి ఆ విషయం ఆచరణ అమలులోకి తీసుకువచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కేకే ఆధ్వర్యంలో కమిటీని వేసి దాని విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్న కమిటీ చైర్మన్ గా కే కేశవరావు సభ్యులు కోదండరాం సార్ , తెలంగాణ రాష్ట్రం మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , అద్దంకి దయాక ర్, రాములు నాయక్ , శోభ నాగిరెడ్డి కు కృతజ్ఞతను తెలుపుటలో భాగంగా జరగబోయేటువంటి సభని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు బచ్చల పద్మచారి , మహిళా ఉద్యమకారుల ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు రెడ్డి బోయిన వరలక్ష్మి , సీనియర్ జర్నలిస్ట్ రజనీకాంత్ , మధు గౌడ్ , శ్రీనివాస్ నాయక్ , భరత్ చంద్ర , నరసింహ చారి , షేక్ అబ్బాస్ అలీ , బానోతు రమేష్ , మోతుకూరి వేంకటేశ్వరాచారి , అశోక్ సింగ్ , అల్లిక సంతోష్ యాదవ్ , కమలమ్మ , ధనలక్షి , యాకలక్షి , కామని అనంతలక్షి , వసీం ఖాన్ , ఆసిఫ్ , గాజుల రవి , గాలి రాము గౌడ్ , ఇనుప శ్రీను , ఇనుప సుందరరావు , బాబు నారపొంగు , వెకటికోటి కూటి , ఊరుకూరు అంకాలు , sk యాకోబు , కోసూరి వీరబాబు తదితరులు బయలుదేరారు.

## గోపిశెట్టి నాగేశ్వరరావుకు నివాళులు అర్పించిన శెట్టి రంగారావు



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరానికి చెందిన గోపిశెట్టి నాగేశ్వరరావు అకాల మరణంకు చింతిస్తూ వారి ఇంటికి వెళ్ళి నివాళులు అర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, నాళం సతీష్ తదితరులు ఉన్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు పనిచేసిన గోపీశెట్టితో సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న శెట్టి. అనంతరం వారి కుమారులు ప్రసాద్, అశోక్,సంతోష్ లతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## యంగ్ ఇండియా స్కూల్ కొత్తగూడెం నియోజకవర్గానికి కీర్తి పతాక

**కొత్తగూడెం, నేటి శుభోదయ :** ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటు కానున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొత్తగూడెం నియోజకవర్గానికి ఒక కీర్తి పతాక అని, ఈ స్కూల్ ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా కేంద్రం గొప్ప విద్యా హబ్'గా మారబోతోందని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 'యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల' నిర్మాణ పనులను సోమవారం ఆయన అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకూ ఒకే క్యాంపస్ లో విద్యను అందించాలనే ప్రభుత్వ ఆలోచన ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద కొత్తగూడెం క్యాంపస్ లో రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో అత్యంత అత్యాధునిక హంగులతో ఈ స్కూల్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. 25.475 ఎకరాల భారీ విస్తీర్ణంలో, 5,38,246 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో నిర్మిస్తున్న ఈ భారీ నిర్మాణాల్లో అకడమిక్ బ్లాక్, జూనియర్, సీనియర్ హాస్టల్ బ్లాకులు, డైనింగ్, కిచెన్ లతో పాటు సిబ్బంది కోసం క్వార్టర్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ సరికొత్త స్కూల్ ను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్దేశించుకొని పర్యవేక్షిస్తున్నామని, తెలిపారు. ఈ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు డిజిటల్ స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, కంప్యూటర్ సెంటర్లు, సైన్స్ ల్యాబ్‌లు, 5000 పైగా పుస్తకాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసం కోసం 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ కోర్టులను ప్రత్యేకంగా నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా, పర్యావరణ హితంగా ఉండేలా సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, సౌర, పవన విద్యుత్ వ్యవస్థలను, నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విధానాలను ఇక్కడ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో రవాణాసౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ఇప్పటికే రోడ్లు, బ్రిడ్జీలు, అండర్ బ్రిడ్జీలు, ఓవర్ బ్రిడ్జిలు, ఔటర్ రింగు రోడ్లు కొన్ని నిర్మాణ దశలో





ఉండగా, మరికొన్నింటికీ మంజూరు లభించిందని తెలిపారు. అన్ని కులాలవారికి 17 కమ్యూనిటీహాలు మంజూరు చేయడం జరిగిందని, ఎయిర్పోర్టు, అంతర్జతీయ క్రికెట్ స్టేడియం, క్రీడామైదానాలు, జిమ్ ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత, డీఈవో వాసంతి, పాఠశాలల భవనాల పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు హేమచంద్ర రావు, రాజగోపాల్, నాయకులు వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, కార్పొరేటర్లు ఎర్రబెల్లి శంకర్, దుర్గ, సుధాకర్, పద్మ, ఆకాంక్ష, హిమశ్రీ, బండి నర్సింహా, విజయ్, తులశమ్మ, సహేరా, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



**కొత్తగూడెం, నేటి శుభోదయ :** సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారి పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అఖిల భారత బొగ్గుగనుల అధికారుల సంఘం (ఐఎంఓఏ) సింగరేణి శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం అధికారులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రింబవళ్లు శ్రమించి సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్న అధికారుల పట్ల యాజమాన్యం, ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వీడాలన్నారు. అధికారుల పే-రివిజన్, అలవెన్సులు, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లాభాల్లో వాటా, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి అధికారుల సమస్యలపై చొరవ చూపాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు వంగ వెంకట్, జె గట్టయ్య, కిష్టాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో సిబ్బందికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 400 బిర్యానీ ప్యాకెట్ల పంపిణీ

**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాత్ర ఎంతో అమూల్యమైనదని ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కొనియాడారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పోలియో సిబ్బంది సేవలను అభినందిస్తూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఖమ్మం) ఆధ్వర్యంలో సోమవారం నగరంలో 400 మంది ఆరోగ్య శాఖ సిబ్బందికి ఉచితంగా బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు (జీవై నరేష్), ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు (బీఎన్), సహాయ కార్యదర్శి బాదే రమేష్ (రవి)లు పాల్గొని సిబ్బందికి ఆహార ప్యాకెట్లను అందజేశారు. పోలియో రహిత సమాజం కోసం ఎండను సైతం లెక్కచేయకుండా పని చేస్తున్న సిబ్బందికి అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు. ఈ పంపిణీ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ ఈసి సభ్యులు మాటేటి కిరణ్ కుమార్, రాయపూడి రవికుమార్, సుకాసి శేషగిరి రావు, పోట్ల రామనాథం, మాజీ కోశాధ్యక్షులు తుములూరి లక్ష్మీ నరసింహారావు, జంగిలి రమణ, సభ్యులు కల్వకుంట్ల గోపాలరావు పాల్గొన్నారు.వీరితో పాటు టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, టీఎన్జీవోస్ యూనియన్ నగర కార్యదర్శి పోలవరపు ఆంజనేయులు, మెడికల్ ఉద్యోగ సంఘ నాయకులు కృష్ణారావు, వేణుగోపాలరావు, వీరన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.--- ధన్యవాదాలు తెలిపిన డీఎంహెచ్ఓ పల్స్ పోలియో సిబ్బందికి అల్పాహారం, భోజన వసతి కల్పించి పెద్దమనసు చాటుకున్న ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు, వారి కార్యవర్గానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రామారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని ఆయన పేర్కొన్నారు.



# ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు : జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ములకలపల్లి మండలంలో పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంతో పాటు ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదట ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని బీఎల్వోలకు సూచించారు. ఫారాల పంపిణీ సందర్భంగా ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లే సమయంలో ప్రతి కుటుంబాన్ని తప్పనిసరిగా కలుసుకుని అవసరమైన వివరాలను నమోదు చేయాలని, ఏ ఒక్క అర్హుడూ మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం దరఖాస్తుల స్వీకరణ, పరి శీలన ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఓటరు జాబితా సవరణను పూర్తిస్థాయి పారదర్శకతతో, భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన ఫారాలను గడువులోపు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ములకలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న చికిత్స విధానా లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్‌పేషెంట్ వార్డు, ఔట్‌పేషెంట్ వార్డు, ప్రసూతి గది, రక్త పరీక్షల గది, ఫార్మసీ, ఔషధ నిల్వ కేంద్రం, ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి రోజువారీగా వచ్చే ఔట్‌పేషెంట్ల సంఖ్య, చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్ల సంఖ్య, నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన మందులు అందు బాటులో ఉన్నాయా, ఔషధ నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో పరి శీలించారు. అవసరమైన మందులు, పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వైద్యులు, సిబ్బంది సమ యపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించా లని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సామగ్రిని తగినంతగా నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు, సురక్షితమైన తాగునీటి వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, పరిస రాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిం చాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ స్వాతి బిందు, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి , వైద్యాధికారి డాక్టర్ సాయి కళ్యాణ్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకృష్ణ, మెడికల్ సిబ్బంది ఇమ్రాన్, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభ వాయిదా



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కూడా కారుణించ డాని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భారీ వర్షాల కారణంగా ఈ నెల 30న తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సభా ప్రాంగణం అంతా బురదమయంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కారణం వల్ల రైతులకి ప్రజలకి కాంగ్రెస్ కార్యకర్తలకి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశంతోనే సభ నిర్వహణలో మార్పులు చేసినట్లు ఆయన చెప్పుకుచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ ప్రాంతాన్ని సోమవారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పరిశీలన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లక్షలాది మంది రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని భావించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం 11 వాతావరణ పరిస్థితుల్లో ఇక్కడ సభ నిర్వహించడం అందరికీ ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. తొలిరోజు ప్రారంభ సభగా అనుకున్న ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తి అయిన తర్వాత మరింత ఉత్సాహంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తరువాత వాతావరణ శాఖ నివేదికలను అనుస రించి ముఖ్యమంత్రి, కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. సభ నిర్వహణ తేదీలపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే వాతావరణ శాఖ నుంచి వారం రోజుల ముందస్తు అంచనాలను తీసుకుంటుందని ఆయన అన్నారు. జులై నెల 3, 4 తేదీల వరకు వర్షాలు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు మరో వారం రోజుల వాతావరణ సమాచారాన్ని సేకరించాలని ఆదేశించాం. వాతావరణ పరి స్థితిని బట్టి ఈ సభను వచ్చే 6, 7 లేదా 8వ తేదీల్లో నిర్వహించేలా ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తు న్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమ యిలతో పాటు జిల్లాలోని శాసనసభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మిగతా ఎమ్మెల్యేలు, ప్రజలు, రైతాంగ సోదరులు ఈ సభకు తరలిరావడా నికి భారీ ఉత్సాహాన్ని చూపిస్తున్నారని, ప్రజలు ఊహించని రీతిలో ఈ సభ అత్యంత విజయవంతం కాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జూలై 1న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్- ఇంటర్వ్యూ : డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రి, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు అత్యవసర ప్రాతిపదికన జూలై 1న ఉదయం 11 గంటలకు వాక్–ఇన్– ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు.మధిర ఏరియా ఆసుపత్రికి ఒకరు, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఒకరు చొప్పున మొత్తం ఇద్దరు గైనకా లజీ (ఓబిజి) స్పెషలిస్టులను ఎంపిక చేయనున్నట్లు అన్నారు. ఎంపికైన ప్రతి వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ (ఓబి అండ్ జివై ) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసు పత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వను న్నట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్–ఇన్–ఇంటర్వ్యూ జూలై 1, 2026 తేదీన ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మంలోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఎఫ్ –2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధ్రువప త్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్–ఇన్–ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు.పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు https://khammam.telangana.gov.in ను సందర్శించా లని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సర్ -2026 హౌస్ టు హౌస్ ఎన్యుమరేషన్ పరిశీలన





**ఖమ్మం, నేటి శుభోదయ :**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ –2026) కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న హౌస్ టు హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ లు) నిర్వహిస్తున్న ఎన్యుమరే షన్ ప్రక్రియను పరిశీలించారు. బిఎల్ఓ లు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు, అవగాహన కరపత్రాలను సక్రమంగా పంపిణీ చేస్తున్నారా, ఫారం నింపే విధానాన్ని ఓటర్లకు స్పష్టంగా వివరిస్తున్నారా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించి, ఓటర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అలాగే పోలింగ్ స్టేషన్ల వారీగా మొత్తం ఓటర్ల సంఖ్య, పూర్తయిన మ్యాపింగ్, పెండింగ్ మ్యాపింగ్ వివరాలను సంబంధిత బిఎల్ఓ లు, సూపర్వైజర్లను అడిగి తెలుసుకుని పనుల పురోగతిని సమీక్షిం చారు.ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్ సంబంధిత బిఎల్ఓ లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటు హక్కు ఉండి ప్రస్తుతం ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి, వారిని ఫోన్ ద్వారా సంప్రదించి సంబంధిత ప్రాంతాల బిఎల్ఓ లతో సమన్వయం చేసుకుని ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే తక్కువ పంపిణీ శాతం ఉన్న బిఎల్ఓ లకు సంబంధిత సూపర్వైజర్లు నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ, పనులను పర్యవేక్షించి నిర్దేశిత గడువులోగా ఫారాల పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్యుమరేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని, ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు ఖచ్చితంగా నమో దయ్యేలా బిఎల్ఓ లు బాధ్యతాయుతంగా పనిచేయాలని కమిషనర్ సూచించారు.

# మామిళ్ల గూడెంలో పారిశుద్ధ్య నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆకస్మికంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహ ణను పరిశీలించారు. రోడ్ల శుభ్రత, డ్రైనేజీల పరిశుభ్రత, ఇంటింటి చెత్త సేకరణ విధానం, ట్రాక్టర్ల పనితీరు తదితర అంశాలపై సంబంధిత శానిటేషన్ సిబ్బంది, జవాన్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.రోజువారీగా ట్రాక్టర్ ఏ సమయం నుంచి ఏ సమయం వరకు పనిచేస్తోంది, ఇంటింటి చెత్త సేకరణ డివిజన్లో జరిగిందా ఈరోజు ఏ ఏ ప్రాంతాల్లో పనులు నిర్వహించారనే వివరాలను తెలుసు కొని అవసరమైన సూచనలు చేశారు.

# గోపాలరావు-కళావతి దంపతులను సత్కరించిన ఆకుల గాంధీ





**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం వాస్తవ్యులు, ఉపాధ్యాయులు లేడిబోయిన గోపాలరావు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. జిల్లాలోని రఘునాథ పాలెం మండలం గణేశ్వరం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ సోమవారం రిటైరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సహచర ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, వనం శ్రీనివాసరావు, ఆకుల సురేష్,హాజరై గోపాలరావు – కళావతి దంపతులను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు చెబుతూ జ్ఞాపికను ప్రదానం చేశారు.

# స్వర్గీయ పిట్టల చంద్రశేఖర్ కు ఆకుల, తోట తదితర ప్రముఖుల ఘన నివాళి



**ఖమ్మం, నేటి శుభోదయ :**
స్వర్గీయ పిట్టల చంద్రశేఖర్ కు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు తోట రామారావు,కనకం జనార్ధనరావు, శభాష్ రమణ,రాకం రాంబాబు, ఆకుల సత్య నారాయణ,విప్ప చంద్రమోహన్,పిట్టల దయానంద్,వోల్లిశెట్టి నర్సయ్య,ఆకుల సురేష్,బషీకర్ల తన్మయ్ తదితరులు ఘనంగా నివాళులర్పించారు. నాగార్జున గ్రామీణ బ్యాంక్ మాజీ ఉద్యోగి దివంగత చంద్రశేఖర్ సంవత్సరీకం (ప్రథమ వర్ధంతి) ఖమ్మం సారథి నగర్ లోని స్వగృహంలో సోమవారం జరిగింది.ఈ సందర్భంగా గాంధీ, రామారావు,జనార్ధన రావు తదితర ప్రముఖులు హాజరై చంద్రశేఖర్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన సతీమణి అనురాధ, తమ్ముడు పిట్టల దయానంద్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి స్వర్గీయ చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విరాళంగా కుర్చీల బహుకరణ



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :**
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్టాముల శ్రీశైలం ఎలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారోజు సుధాకర్ ఆధ్వర్యంలో 25 కుర్చీలు డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు నా వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని అదేవిధంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగయువత ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి

**ఖమ్మం, నేటి శుభోదయ :**
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు 3 నుంచి 4 నెలల పాటు వివిధ రంగాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల అర్హులైన గిరిజన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఐటీడీఏ స్కిల్ ట్రైనింగ్ సెంటర్, ఖమ్మంలో వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, బ్యూటీషియన్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (ఫుడ్ అండ్ బేవరేజ్) లెవల్–4, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్ కోర్సుల్లో శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్ కోర్సులకు ఎస్‌ఎస్‌సీ లేదా అంతకంటే పై విద్యార్హత, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుకు ఇంటర్మీడియట్, బ్యూటీషియన్ కోర్సుకు 8వ తరగతి లేదా అంతకంటే పై విద్యార్హత కలిగిన వారు అర్హులని తెలిపారు. వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్ కోర్సులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు, బ్యూటీషియన్ కోర్సుకు 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కోర్సు వ్యవధి 94 నుంచి 117 రోజుల వరకు ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ సమయం లో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్‌తో పాటు శిక్షణ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్ అందజేయబడు తుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, విద్యార్హతల ధృవ పత్రాలతో జూలై 1, 2026 ఉదయం 9 గంటలకు రోటరీ నగర్ (పోలీస్ స్టేషన్ ఎదురుగా, ఎస్‌బీఐ బ్యాంక్ పైన) ఉన్న ఐటీడీఏ స్కిల్ ట్రైనింగ్ సెంటర్, ఖమ్మంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 6305802724 నంబర్ నందు సంప్రదించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

# శ్రీ సరస్వతి శిశు మందిరాల అభివృద్ధికి రోటరీ క్లబ్ నిరంతర సహాయ సహకారాలు : లేక్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రాజశేఖర్ వోదెల



**సంగారెడ్డి ప్రతినిధి, నేటి శుభోదయ :** సమాజంలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిరాల అభివృద్ధిలో పాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు రాజశేఖర్ వదెల తెలిపారు. సదాశివపేట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన అంతస్తును ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సదాశివపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రభు ఓదెల మాట్లాడుతూ.. గతంలో ఈ స్కూల్‌కు టాయిలెట్ల సదుపాయాన్ని కల్పించామని గుర్తు చేశారు. అదే సమయంలో పాఠశాలకు అవసరమైన అదనపు అంతస్తును నిర్మించాలని సంకల్పించామని, నేడు ఆ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో తృప్తిని ఇచ్చిందని అన్నారు.ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించిన ప్రీమియర్ ఎనర్జీస్ డైరెక్టర్ చిరంజీవి మాట్లాడుతూ.. విద్యార్థుల వికాసానికి ఉపయోగపడే ఈ ప్రాజెక్టును స్పాన్సర్ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. పాఠశాలలోని చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని, మంచి వాతావరణం కలిగిన ఈ పాఠశాల భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ కార్యదర్శి శివాని , నీలిమ ఓదెల , సదాశివపేట రోటరీ క్లబ్ అశోక్ బుస కార్యదర్శి , ఎల్క్టెడ్ కార్యదర్శి రాచన్న స్వామి , కోశాధికారి వేణు , సర్వీస్ డైరెక్టర్ చేల మల్లన్న , చిలుకూరి నరేందర్ , ప్రవీణ్ , అన్నపూర్ణ , సుధీర్ పాల్గొన్నారు.అలాగే పాఠశాల సమితి అధ్యక్షులు రామకృష్ణ , పాఠశాల కమిటీ అధ్యక్షులు అశోక్ , కార్యదర్శి తంగడపల్లి లక్ష్మణ్ , సరాపు శ్రీనివాస్ , కోడూరు అంజయ్య , పాఠశాల ప్రధానాచార్యులు సంగమేశ్వర్ మరియు ఇతర కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# రైతుల అభ్యున్నతే సహకార బ్యాంకుల ప్రగతికి పునాది

## : రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం, నేటి శుభోదయ :**
సహకార బ్యాంకులు రైతులకు, గ్రామీణ ప్రజలందరికీ ఆర్థిక పరంగా అండగా నిలుస్తూ, పొదుపు, రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజక వర్గంలోని కల్లూరు పట్టణంలో సోమవారం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) కల్లూరు బ్రాంచ్ నూతన భవనాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు మరింత చేరువలో, సౌకర్యవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కల్లూరులో నూతన భవనంలో డీసీసీబీ శాఖను ప్రారంభించామని తెలిపారు. రైతు సుభిక్షంగా ఉంటేనే సహకార బ్యాంకులు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. రైతుల ఆదాయం పెరిగి, వారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినప్పుడు బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, తద్వారా మరింత మంది రైతులకు రుణాలు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కల్లూరు బ్రాంచ్ ఆర్థికంగా బలమైన శాఖగా ఎదగడానికి వ్యాపారవేత్తలు, ప్రజలు తమ డిపాజిట్లను సహకార బ్యాంకులోనే ఉంచేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. బ్యాంకు బలోపేతమైతే స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న మంత్రి, ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లభించిందన్నారు. కల్లూరుకు రేవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేస్తూ, త్వరలో ఇంటిగ్రేటెడ్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఆధునిక పరిపాలనా సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. కల్లూరు మండలంలో సాగునీరు, తాగునీరు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మౌళిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో మండల కార్యాలయాలు, కళాశాల భవనాలు, నీటి పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వేంసూరులో నిర్మాణంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభమైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. ఖమ్మం– అశ్వారావుపేట పాత రహదారిని నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. అలాగే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి ఎగ్జిట్, ఇతర మౌళిక వసతుల కల్పనకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంచి పేరును మరింత పెంచేలా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ అవకాశం వచ్చినా ముందుగా సత్తుపల్లి నియోజకవర్గానికి తీసుకురావడానికి కట్టుబడి ఉంటానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యేమట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, డిసిసిబి బ్యాంక్ ప్రయివేట్ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే ఋణాలందిస్తున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలన్నారు. రైతులకు ఎన్ని రకాల రుణాలు వస్తాయో అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ గంగాధర్, ఏసీపీ వసుంధర యాదవ్, బ్యాంక్ సిఇఓ ఎన్. వెంకట ఆదిత్య, డిజిఎం ఎం. సర్వేశ్వర రావు, ఎజిఎం బి. చందర్ రావు, మేనేజర్ ఎం. అనిత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బాగం నీరజ, కల్లూరు మునిసిపల్ చైర్మన్ ఎం. మోహన్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తులం బంగారం హామీ ఇంకా ఎప్పుడు నెరవేరుస్తారు..?

## - ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, నేటి శుభోదయ :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని PSR గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని గుర్తు చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అదేవిధంగా ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. వృద్ధులకు ప్రస్తుతం ఉన్న పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు పెంచుతామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు.మహిళలకు అందిస్తామని చెప్పిన స్కూటీల కోసం మహిళలు ఆశగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. ఎన్నికల హామీలన్నింటినీ వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటారా... లేక హామీలే మిగిలిపోతాయా?"...అన్నారు ...అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది... ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు...ఇంకా ఒక్క సంవత్సరం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది ... గత ప్రభుత్వం మీద ఇంకా ఎన్ని ఈరోజులు ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతారు ... ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని... వారికి ఇచ్చిన హామీలు గుర్తు చేస్తున్నాం ..కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో కొంత ఆలస్యం జరిగిందని, ఇకపై అలాంటి పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన ఎం. శ్రీను తనకు గతంలో దివ్యాంగుల పెన్షన్ వచ్చేదని, సదరం సర్టిఫికెట్ చేసినప్పటికీ ఆగిపోయిందని తనకు పెన్షన్ మళ్ళీ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన ఎస్.కే. నాజియా తన కూతురికి తలసేమియా వ్యాధి ఉందని సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ మంజూరు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం హిమాంనగర్ గ్రామ పంచాయతీ ప్రజలు, విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామపంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాల ఆక్రమణలను తొలగించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన చాగంటి శ్రీదేవి తనకు సర్వే నెంబర్ 591/1/2 లో రెండు ఎకరాల భూమి ఉందని, దానిని అక్రమంగా సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం జరుగుతుందని, ధరణిలో సర్వే నెంబర్ మిస్ మ్యాచ్ అయిందని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కూసుమంచికి రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాడి ఎడ్లతో తహసిల్దార్ కార్యాలయం రైతు ముట్టడి



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** యాచారం మండలం పరిధిలోని మొగుళ్ళ వంపు గ్రామానికి చెందిన పాండురంగారెడ్డి, అన్నదమ్ములకు సర్వే నెంబర్ 98 లో 16 ఎకరాల 20 గుంటల భూమి ఉంది 1985, సంవత్సరంలో 8 ఎకరాలు 1993, లో నాలుగు ఎకరాలు విక్రయించగా మిగులు 4 ఎకరాల 20 గుంటల భూమిలో తన వాటాకు రావాల్సిన 3 ఎకరాలకు తన పేరు మీద పట్టా పాస్ బుక్ ఇచ్చి ఆన్లైన్లో ఎక్కించాలని 15 ఏళ్లుగా ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోక సమస్యను పరిష్కరించ పోవడంతో విసిగి వేసారి పోయి తన కాడెడ్లతో రైతు పాండురంగారెడ్డి, తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి నిరసన చేపట్టాడు. తన గ్రామానికి వచ్చి వివరాలను సేకరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు. 15 ఏళ్లుగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా సిపిఐ ఎంపార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య సిపిఐఎం నాయకులు ఏ మల్లేష్ S రాములు రైతుకు అండగా నిరసన చేయడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మార్వో అయ్యప్ప, రైతు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేస్తే ఆ భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి చట్టపరంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.దీంతో రైతు ఆందోళన విరమించడం జరిగింది కార్యక్రమంలో వివిధ బుసమస్యలతో వచ్చిన రైతులు నీరసనలో పాల్గొన్నారు.

# బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## : ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు కోసం నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన సమన్వయ సమావేశం లో ఎస్పీ ఆపరేషన్ ముస్కాన్-12 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన పిల్లలు, భిక్షాటనకు గురవుతున్న చిన్నారులు, నిరాశ్రయులు, బాల కార్మికులను గుర్తించి సంరక్షించి వారి కుటుంబాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమాన్ని జులై 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమం విజయవంతానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, మహిళా-శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్ హెల్ప్‌లైన్-1098, విద్య, వైద్య, కార్మిక శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లాలో 18 ఏళ్లలోపు పిల్లలను హింసించడం, భిక్షాటన చేయించడం, బాల కార్మికులుగా వినియోగించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లేష్ స్వామి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, డీసీపీవో హరికుమారి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ రాము, అసిస్టెంట్ లేబర్ అధికారులు నాగరాజు, శాస్త్రి, ఏసుపాదం, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సైదులు, కేవీఎస్‌సీఎఫ్ కోఆర్డినేటర్ రాజేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, ఎస్‌ఐలు రమాదేవి, రాంబాబు, రామ్మూర్తి, రావూఫ్, వెంకన్న, సారంగపాణి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలోని గనగాపూర్ శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించిన

## : శ్రీ అనిమిశెట్టి జయప్రకాశ్



**సంగారెడ్డి , నేటి శుభోదయ :** ఏరువాక పున్నమి సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులు, సుభిక్షాలతో ఉండాలని శ్రీ గురు దత్తాత్రేయ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్ గారు, కంది మాజీ సర్పంచ్ వీరేశం గారు, గోపాల్ గారు, సునీల్ కుమార్ అపెక్స్ తదితరులు పాల్గొన్నారు."ఏరువాక పున్నమి సందర్భంగా ప్రతి ఇంట ఆనందం, ప్రతి రైతు కుటుంబం సుభిక్షంగా ఉండాలని శ్రీ గురు దత్తాత్రేయ స్వామిని ప్రార్థించాము" అని వారు పేర్కొన్నారు.

# రాహుల్ ఆదర్శప్రాయులు - భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 29, (నేటి శుభోదయ),ఒక అధికారి ప్రజా సేవను తన శ్వాసగా భావిస్తే ఆ ప్రాంతం ఎలా మారుతుందో చెప్పడానికి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ప్రత్యక్ష నిదర్శనం అని శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రశంసించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ హాల్లో నిర్వహించిన ఐటీడీఏ పీవో రాహుల్ రెండేళ్ల పాలన సక్సెస్ మీటిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గత రెండేళ్లలో ఆయన తన కార్యక్షేత్రంలో సృష్టించిన విప్లవాత్మక మార్పులు, వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో నూతన ఆశలను చిగురింపజేశాయి అన్నారు.పరిపాలన అంటే కేవలం ఫైళ్లకు పరిమితం కాదని, అది అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఒక సాధనమని పిఓ రాహుల్ నిరూపించారన్నారు. గిరిజన సంస్కృతికి పట్టం కడుతూనే, ఆధునిక విద్య మరియు ఉపాధి రంగాల్లో మన గిరిజన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా ఆయన చేసిన కృషి అనన్యం అన్నారు.విద్య, వైద్యం, వసతి, క్రీడలు మరియు సంస్కృతి అనే ఐదు ప్రధాన సూత్రాలతో ఆయన నిర్మించిన 'గిరిజన వికాస సౌధం' నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందటం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఆదివాసీల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ప్రజా బాంధవుడి ప్రస్థానం, భావి తరాలకు ఒక స్ఫూర్తిదాయక పాఠం అని అభినందించారు

### అందరి సహకారంతోనే సక్సెస్ : పిఓ రాహుల్

అందరి సహకారంతోనే భద్రాచలం ఐటీడీఏని ముందుకు తీసుకు వెళ్ళటం జరిగిందని ఐటీడీఏ పీవో బి. రాహుల్ వెల్లడించారు. ప్రధానంగా జిల్లా శాసనసభ్యులు కూడా ఎంతగానో సహకరించారని తెలిపారు. యూనిట్ అధికారులు కూడా బాధ్యతాయుతంగా పనిచేశారని ప్రశంసించారు. ఐటీడీఏ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు గిరిజన అభివృద్ధిలో చేయి చేయి కలిపారని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు 'ఉద్దీపకం' కార్యక్రమాన్ని అమలు చేశామన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్, అర్థమెటిక్, తెలుగు భాషలపై పట్టు సాధించేలా ప్రత్యేక పుస్తకాలను రూపొందించడం వల్ల, ఏకంగా 90% మంది విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారన్నారు.విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను తీర్చిదిద్దేందుకు కెరీర్ అవేర్ నెస్ ఫ్లెక్సీలను విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయగా అవి ఎంతగానో సక్సెస్ ఇచ్చాయని పేర్కొన్నారు.క్రీడల్లో గిరిజన



విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ వారిని ప్రోత్సహించటం జరిగిందని సత్ఫలితాలు పాజిటివ్ గా వచ్చాయన్నారు.గిరిజన మ్యూజియంను ఆధునీకరించి, 1.5 లక్షల మంది సందర్శకులను ఆకర్షించేలా తీర్చిదిద్దడమే కాకుండా, 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పర్యాటక పురస్కారాన్ని' ఢిల్లీ నుంచి రూ. 1 కోటి నిధులను అందుకోవటం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు.గిరిజన ఇలవేల్పుల చరిత్రను తెలిపే పుస్తకాన్ని వెలుగులోకి తేవటం కూడా సంతోషకరమన్నారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తూ ప్రారంభించిన 'భద్రగిరి మార్ట్', నేడు గిరిజన కుటుంబాలకు ఆర్థిక భరోసానిచ్చే ప్రధాన వేదికగా మారిందన్నారు భద్రాచలం శాసనసభ్యులు ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది సమక్షంలో ఐటీడీఏ పీవో సాధించిన ప్రగతి పోస్టర్ ఆవిష్కరించారు. అందరి సమక్షంలో రెండు సంవత్సరాలు పూర్తి చేసినందున కేక్ కట్ చేసి ఐటిడిఏ పీఓకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం సర్పంచ్ పూణేమ్ కృష్ణ మరియు ఇతర శాఖల యూనిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం | హైదరాబాద్
30 - 06 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ
8

## మక్తా మహబూబ్‌పేట్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం..





**మియాపూర్, నేటి శుభోదయ:** సోమవారం రోజు మక్తా ప్రభుత్వ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను అందించారు.అనంతరం ప్రముఖ సంఘసేవకులు, మియాపూర్ గ్రామస్థులైన రాచమల్ల రవీగౌడ్ అంగన్వాడి టీచర్లు, వాలంటీర్లు, తల్లిదండ్రులకు తన స్వంత ఖర్చు లతోభోజనం ఏర్పాటు చేసి వారితో కలసి మధ్యాహ్న భోజన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అంగన్వాడి సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందిస్తూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారతదేశం కోసం మనందరం కలిసి పనిచేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ వాస్తవ్యులు మన్నే సురేష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కార్మిక నాయకులు ముద్దంగుల తిరుపతి, తాండ్ర రామచందర్ గౌడ్, మన్నే నరేందర్ ముదిరాజ్, ముద్దంగుల గిరి, తాండ్ర మహిపాల్ గౌడ్, బాలాజీ దూశ్రీ లు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026 అమలు సమీక్షపై వీడియో కాన్ఫరెన్స్..




**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు శేరిలింగంపల్లి ఈ ఆర్ వో / జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో 052- శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026 అమలును సమీక్షించడమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం. సర్ -2026 సమర్థవంతంగా నిర్వహించేందుకు ముఖ్య ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలను సమావేశంలో వివరంగా సమీక్షించారు. అనంతరం, సంబంధిత అధికారులందరూ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రివిజన్ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించడంతో పాటు అన్ని కార్యకలాపాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

## జులై 1న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి..

### - టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు

**శేరిలింగంపల్లి , నేటి శుభోదయ :** రాష్ట్రంలో లక్షలాది మంది పేదలు సొంత ఇంటి స్థలం, ఇంటి పట్టా కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. భూమిలేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రామకృష్ణ మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి ఎన్నోసార్లు వినతి పత్రాలు అర్జీలు పెట్టుకున్న పేద ప్రజలు అధికంగా ఉన్నారు. వారికి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ చలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కార్యక్రమం నిర్వహిస్తుంది శేరిలింగంపల్లి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి ఒకవైపు పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు స్థలం లేదని, మరోవైపు ప్రభుత్వ భూములు కార్పొరేట్ సంస్థలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్న తీరు తీవ్రంగా ఖండించదగినది. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం.ఇంటి స్థలాలు – ఇంటి పట్టాలు సాధించుకునేందుకు జులై 1న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని ఇల్లు లేని ప్రజలు, నిరుపేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి. ప్రజల హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి



పేద కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి పట్టా మంజూరు చేయాలని, ఖాళీ ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాలు భూ పోరాటాలు చేపడతామని హెచ్చరిస్తున్నామని రామకృష్ణ తెలిపారు.

## నీవు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేవా? లేక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేవా

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ శంసుద్దీన్







**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** బిఆర్ఎస్ నాయకులు కోర్టులో కేసు వేస్తే బిఆర్ఎస్ పార్టీలో ఉన్నానని గొప్పలు చెప్పే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ శంసుద్దీన్ అని ఆరోపించారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అసలైన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ శంసుద్దీన్ తెలిపారు.సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత నిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ శంసుద్దీన్ ఆరోపించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నేను 19 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేసిన ఇప్పుడు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇతర పార్టీల నాయకులకు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను పక్కన పెడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ బిఎల్ ఏ ల సమావేశంలో అసలైన కాంగ్రెస్ పార్టీ బిఎల్ఓ లను ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన వారికి ఈ సమావేశంలో ప్రాధాన్యత నివ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను అనగదొక్కుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కి తెలిపిన వారు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు.19 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని ఎంతో సేవ చేశామని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి రాత్రింబవళ్లు కష్టపడి పని చేశామని ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.పార్టీలో ఒక పథకం ప్రకారం అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను పూర్తిగా అనగదొక్కుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో రాహుల్ గాంధీ అసలైన కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయకుండా చూడాలని ఆయన అన్నారు.ముఖ్యంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై ఉందని ఆయన అన్నారు.ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే రాజేంద్రనగర్ చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.




## మియాపూర్ లో దోనేపూడి రమాదేవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ

**మియాపూర్ నేటి శుభోదయ :** సోమ వారం రోజు మియాపూర్ డివిజన్ లో ఎస్ ఆర్ ఎస్టేట్స్ చుట్టుపక్కల కాలనీలలో వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే పేద మహిళలకు చేయూత కోసం వర్షాకాలం సందర్భంగా గొడుగులు పంపిణీ చేశారు. మొదట శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ చేతులమీదుగా ఓపెన్ చేయించి, వారి ఆశీస్సులతో మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సహకారంతో పంపిణి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారం అందించిన శాంతి అమ్మ, రాజేశ్వరి అమ్మ, గాయత్రి , మంజుల,శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి రమ, మాధురి, శైలశ్రీ , శ్రీమతి రాజీ , శ్రీమతి రమా శాస్త్రి, శ్రీమతి ఉష, శ్రీమతి సుజాత, శ్రీమతి చుక్క రమ, శ్రీమతి ఈశ్వరి, శ్రీమతి పద్మశ్రీ, శ్రీమతి శిరీష ల కి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ కి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ సందర్భంగా 113 మందికి గొడుగులు పంపిణి చేసారు. ఇది మా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 48 వ సేవాకార్యక్రమం. ఈ సందర్భం గా శ్రీమతి దోనేపూడి రమాదేవి మాట్లాడుతూ మా ప్రసాద్స్ ఫౌండేషన్ ద్వారా గత 20 సంవత్సరాల నుంచి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఇప్పటికి 18 మెగా ఉచిత వైద్య శిబిరాలు, 48 సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదరికి ఆరోగ్యం అనే ఆలోచనతో ముందుకు వచ్చారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్య





క్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ మెంబర్స్ రాకేష్ చౌదరి, శ్రీను చౌదరి, ప్రసాద్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొడుగులు తీసుకున్న పేద మహిళలు సంతోషాన్ని వ్యక్త పరిచారు.

## సిద్ధిపేట స్మార్ట్ అసోసియేషన్ ఆర్టిస్ట్స్, టెక్నీషియన్స్ నూతన కార్యవర్గం

### - అధ్యక్షురాలిగా బండి సుగుణ

**సిద్ధిపేట, నేటి శుభోదయ :** సిద్దిపేట స్మార్ట్ అసోసియేషన్ ఆర్టిస్ట్స్ & టెక్నీషియన్స్ అసోసియేషన్ 2026 ఎన్నికలు ఈరోజు సిద్ధిపేటలో విజయవంతంగా ముగిశాయి. గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు క్రోల్ల చిరంజీవి అధ్యక్షతన ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. అసోసియేషన్ నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు మరియు ఇతర కార్యవర్గ సభ్యులను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పదాధికారులను అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. అధ్యక్షురాలుగా బండి సుగుణ,ఉపాధ్యక్షురాలు గావుడేం అనిత, ప్రధాన కార్యదర్శిగా స్వామి చరణ్, సహాయం కార్యదర్శిగా మోజేశ్, కోశాధికారిగా భూమయ్య, సహాయ కోశాధికారి సింహాద్రి, సంయుక్త కార్యదర్శిగా నెమలి సుభాష్,, సమాచార కార్యదర్శులుగా కూరెళ్ల సంతోష్ కుమార్, రాకేష్ గౌడ్, స్వేచ్ఛ రెడ్డి, దీక్ష,, ముఖ్య సలహాదారులుగా భాస్కర్ రెడ్డి, ఘటం స్వామి, మల్లేశ్, బాలు కరాటే, విజయ, రాందాస్, మల్లేశ్ యాదవ్, సలహాదారులుగా మటన్ రాజు, పవన్, లక్ష్మి, రాము, సాయి గౌడ్, నరేష్,, మీడియా ఇంచార్జ్ గా చరణ్ రాజ్ (ACR) సోషల్ మీడియా ఇంచార్జ్: నవీన పొట్టి గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు బండి సుగుణ మాట్లాడుతూ సిద్దిపేట స్మార్ట్ అసోసియేషన్ ఆర్టిస్ట్స్ & టెక్నీషియన్స్ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనను నమ్మి అధ్యక్ష పదవికి ఏక



గ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ ఎంతో రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యుల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ తనపై ఉండాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ తప్పకుండా నెరవేరుస్తానని, అందరి సపోర్ట్‌తో అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కావలసిన అన్ని పనులను ముందుండి పూర్తి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులంతా ఒకే కుటుంబంలా సంతోషంగా గడపడం ఆనందంగా ఉందన్నారు.

## రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతు ఆశీర్వాద సభను వాయిదా

**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే కార్యక్రమంలో ఎలాంటి జాప్యం జరగకూడదన్న ఉద్దేశ్యంతో మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం క్రాస్ రోడ్ రోడ్ నందు మంగళవారం జరుపతలపెట్టిన రైతు ఆశీర్వాద సభను తాత్కాలికంగా వాయిదా వేసినారని, మధిర నియోజకవర్గంలో జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ అక్కడే నిర్వహిస్తామని అందుకు సంబంధించిన తగదుపరి తేదీని వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని పత్రికాముఖంగా తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.



# ఎస్సై గా భాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి




**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** స్థానిక ఎస్సై గా పి.శ్రీనివాసరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్సైగా పని చేసిన సంతోష్ ఖమ్మం కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో బొడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డి ని నేలకొండపల్లి కి బదిలీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలం లో శాంతిభద్రతల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ను సిబ్బంది పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రభుత్వ పధకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పధకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలని కోనాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి సూచించారు. మండలం లోని కోనాయిగూడెం లో సోమవారం గ్రామ కమిటి సమావేశం ను సీనియర్ నాయకులు మేకల ఆర్జున్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు పధకాలు అందు తున్నాయన్నారు. పేదోడి సొంతింటి కల ను నేరవేర్చిన ఘనత మంత్రి శ్రీనివాసరెడ్డి కి దక్కుతుందన్నారు. ప్రభుత్వ పధకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయన్నారు. గత పదేళ్లలో ఒక్క ఇంటి నిర్మాణం కూడ జరగలేదన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి విడత 24 ఇళ్ల ను మంజూరు చేసిన మంత్రి శ్రీనివాసరెడ్డి కి రుణపడి ఉంటామన్నారు. ఇంకా వరసగా నాలుగు విడతలు గా ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తారని పేర్కోన్నారు. దీంతో గ్రామంలో గుడిసె లేని గ్రామంగా కాంగ్రెస్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, వడ్లమూడి నర్సయ్య, మేకల ఆర్జున్, కొమ్మినేని విజయ్ బాబు , ఆనం వెంకటరెడ్డి, బోయిన కొండలు, తోట సురేష్, కుమ్మరి నాగమణి, చెరుకుపల్లి ఉపేందర్, కొత్తపల్లి ఆనంద్, వుల్లోజి వీరబాబు, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, కర్ల ఏసు, కొత్తపల్లి నవీన్, కస్తాల నాగరాజు, గద్దల దాసు, ఇబ్రిహం, వుల్లోజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం యువత భాగస్వాములు కావాలి

- ❖ ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మహేందర్ రెడ్డి
- ❖ భారీ కేడ్లను బహుకరించిన దొండ వినోద్ రెడ్డి




**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మహేందర్ రెడ్డి యువకులకు పిలుపునిచ్చారు. సోమవారం గ్రామంలో భారీ కేడ్లు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రహించి గ్రామానికి చెందిన దొండ వినోద్ రెడ్డి సొంత డబ్బులతో సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి భారీ కేట్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ఇన్చార్జి గూడెం శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభకు గ్రామ సర్పంచ్ కొండలు గౌడ్,ఉప సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, సి ఐ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం డ్రగ్స్ కు వ్యతిరేకంగా యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వాలపై ఆధారపడకుండా యువత గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. యువత తలచుకుంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. గ్రామంలో పరిస్థితులకు అనుగుణంగా సేవ చేయాలనే ఉద్దేశంతో దొండ వినోద్ రెడ్డి లాంటి వారు గ్రామానికి సహకారాలు అందిస్తూ తనకున్న దాంట్లో కొంత సహాయం చేస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని తెలిపారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు దిశగా దాతలు ముందుకు రావాలని ఆయన యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి పిఎసిఎస్ చైర్మన్ చిన్నగంట రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అండాలు గిరి తో పాటు ఏంగల్ గూడ, మాన్యగూడ చెందిన వార్డు సభ్యులు, దొండ వినోద్ రెడ్డీ అభిమానులు, ఎస్ ఐ చందర్ సింగ్,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.29ఐబీపి01 పోల్కంపల్లి బారికేడ్స్ బహుకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న సి ఐ మహేందర్ రెడ్డీ ప్రక్కన సర్పంచ్ కొండల్ గౌడ్ తదితరులు.29ఐబీపి02 బారికేడ్స్ రోడ్డు పై నిలిపిన సర్పంచ్ డోనర్ వినోద్ రెడ్డీ తదితరులు.

# ప్రతి జర్నలిస్ట్ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలి : జమాల్ ఖాన్



**చింతూరు, నేటి శుభోదయ :** ప్రతి జర్నలిస్ట్ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని చింతూరు తెలుగుదేశం మండల అధ్యక్షులు, జెకె ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం ఏపీడబ్ల్యూజే సర్వసభ్య మొదటి సమావేశం నిమ్మలగూడెం గ్రామంలోని జేకే ట్రస్ట్ భవనంలో నిర్వహించారు. ఈ సభలో జమాల్ ఖాన్ ప్రసంగిస్తూ గన్ కంటే పెన్ను గొప్పదని,సమాజంలో జర్నలిస్టులు పది మందికి ఉపయోగపడే వార్తలు రాయాలని కోరారు. ఏపీడబ్ల్యూజే పోలవరం శాఖ ఆంధ్రప్రదేశ్ లోనే మంచి పనులు చేస్తూ అగ్రగామిగా ఉండాలని కోరారు. దేశంలో అనేకమంది జర్నలిస్టులు నమ్ముకున్న సిద్ధాంతాలకు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అమరులైనారని అన్నారు. డీజే సభ్యులంతా ఐక్యతగా ఉంటే ఏ సమస్య అయినా సాధించవచ్చని అన్నారు. అలాగే సంఘ నాయకులు అందర్నీ కలుపుకొని వెళ్లాలని, ప్రతి జర్నలిస్ట్ ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ కు ఏపీడబ్ల్యూజే తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరగా,వెంటనే స్పందించి ప్రతి మానవుడు నివసించడానికి ఇల్లు కావాలని, జర్నలిస్టుల ఇళ్ల కోసం తాను ఎమ్మెల్యే ద్వారా, నారా లోకేష్, పల్లా శ్రీనివాసరావు ల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా చూస్తానని హామీ ఇచ్చారు.విలేకరుల హెల్త్ కార్డు ల కోసం లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు.అనంతరం యూనియన్ నాయకులు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ విలేకరుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీడబ్ల్యూజే పనిచేస్తుందని అన్నారు. రంపచోడవరం జిల్లా అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ విలేకరుల సంక్షేమనిధి ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దానికోసం ప్రతినెల ప్రతి సభ్యుడు వంద రూపాయల నుండి ఎంతైనా యూనియన్కు విరాళం ఇవ్వవచ్చని ఈ నిధి విలేకరుల సంక్షేమం కోసమే వినియోగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ నిధికి పదివేల రూపాయల విరాళాన్ని వెంటనే ప్రకటించారు. అనంతరం సీనియర్ నాయకులు సత్యనారాయణ మూర్తి ఐదు వేల రూపాయలు, అడ్డతీగల నాయకులు వీరబాబు 5వేల రూపాయలు సంక్షేమ నిధికి విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాసినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏపీడబ్ల్యూజే సభ్యులు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం దశలవారీగా ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో కు, జిల్లా కలెక్టర్కు విజ్ఞాపన పత్రాలు సమర్పిస్తామని పేర్కొన్నారు. త్వరలో అందరికీ హెల్త్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం చింతూరు డివిజన్ కమిటీ ఎన్నిక జరిగింది. ఏ సమావేశంలో జిల్లాలోని సుమారు 80 మంది ఏపీడబ్ల్యూజే, నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాజరైన సభ్యులకు భోజనం ఏర్పాటు చేశారు.

# ఏపీయుడబ్ల్యూజే చింతూరు డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**చింతూరు, నేటి శుభోదయ :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే ) పోలవరం జిల్లా తొలి సమావేశం చింతూరు డివిజన్ నిమ్మలగూడెంలోని జేకేసీటీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎ. వీరబాబు, కార్యదర్శి పి. వెంకట సమక్షంలో చింతూరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చింతూరు డివిజన్ అధ్యక్షుడిగా ఎం.డి. సౌకత్ అలీ (సాక్షి), కార్యదర్శిగా నీలపు రాజేష్ రెడ్డి (హెచ్ఎం టీవీ) ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా బి. ఈశ్వర చారి (ప్రైమ్ 9), ధన్నాన రామారావు (ఆంధ్రపత్రిక), కోశాధికారిగా ఎన్. రమేష్ (విశాలాంధ్ర), సహాయ కార్యదర్శులుగా బి. రాంబాబు (ఆంధ్ర ప్రభ), బి. నాగేంద్ర కుమార్ (సూర్య) ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా టి. వెంకటరామయ్య (మన వార్త), ఎస్. తమ్మయ్య (జనం న్యూస్), ఇ. రమేష్ (సాక్షి), ఎం. శ్రీను (ఈనాడు) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం డాక్టర్ జమాల్ ఖాన్ సహకారంతో యూనియన్ సభ్యులందరికీ హెల్త్ కార్డులు అందించే కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు.అలాగే జర్నలిస్టుల సంక్షేమం కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తూ ప్రతి సభ్యుడు నెలకు రూ.100 చొప్పున సహకరించాలని తీర్మానం చేశారు.సంక్షేమ నిధికి జిల్లా అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్ రూ.10,వేలు,జిల్లా కార్యదర్శి బి. సత్యనారాయణ రూ.5,వేలు , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు టీవీ5 వీరబాబు రూ.5 వేలు , కమిటీ సభ్యులు వి.వి.ఎస్.టి శ్రీనివాస్ రూ.2 వేలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ జాయింట్ సెక్రటరీ ఎం. రామకృష్ణ (టీవీ5), కె. జీవన్ కుమార్ (మహాన్యూస్), జిల్లా కమిటీ సభ్యులు బాల నారాయణ, ఉదయ్, ఏడుకొండలు, బి. శ్రీను, ఎం. సత్తిబాబు, జి. ప్రభాకర్, ఎ. సూరిబాబు, పి. మోహన్, టి. దుర్గా ప్రసాద్, కోశాధికారి సత్యశేఖర్, వార్త రమణ, సాక్షి బాబురావు, వి.వి.ఎస్.టి శ్రీనివాస్ రావు, విశాలాంధ్ర భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పాటు అందించదలచిన జర్నలిస్టు మిత్రులు యూనియన్ సంక్షేమ నిధికి తమ సహాయ సహకారాలు అందించాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు నిర్మలా జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

- ❖ "తప్పుకుంటూ పోతే మీ పాత చిట్టా బయటపెడతాం!
- ❖ సంగారెడ్డి వేదికగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పొలిటికల్ పంచ్!
- ❖ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూనే..కాంగ్రెస్ పథకాలు అమలు చేస్తున్నాం!
- ❖ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టబోయిన ఎమ్మెల్యేకు చుక్కలు చూపించిన నిర్మలమ్మ..!
- ❖ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజలకు కాంగ్రెస్ అండ : నిర్మలా జగ్గారెడ్డి స్పష్టీకరణ!





**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సంగారెడ్డి నియోజకవర్గంలో టీజీఐఐసీ (TGIIC) చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తనదైన శైలిలో పొలిటికల్ హీట్ పెంచారు. పోతిరెడ్డిపల్లిలో జరిగిన కళ్యాణా లక్ష్మి , షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ప్రయత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు నిర్మలా జగ్గారెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. అప్పుల చిట్టాను బయటపెట్టిన నిర్మల:కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తులం బంగారం, మహాలక్ష్మి పథకం ఎప్పుడు ఇస్తారంటూ కాంగ్రెస్ హామీలను ప్రశ్నించారు. దీనిపై ఏమాత్రం తగ్గకుండా నిర్మలా జగ్గారెడ్డి అంతే వేగంగా రియాక్ట్ అయ్యారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అపారమైన అప్పులను తీర్చడానికే మాకు ప్రస్తుతం సమయం పడుతోంది" అంటూ గత పాలకుల ఆర్థిక వైఫల్యాలను ఆమె నేరుగా ఎండగట్టారు.పథకాల అమలుపై ధీమా:రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయకుండా ఒక్కొక్కటిగా పథకాలను అమలు చేస్తూ ప్రజలకు విరివిగా చేయూతనిస్తోందని నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**ఎమ్మెల్యేకు వేదికపైనే స్ట్రాంగ్ కౌంటర్:**

చివరగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను ఉద్దేశించి నిర్మలమ్మ వేసిన పొలిటికల్ పంచ్ సభలో కాకరేపింది. "ఇలా హామీల గురించి మీరు తప్పుకుంటూ పోతే.. గత పదేళ్ల మీ పాలనలో ఇచ్చిన మోసపూరిత హామీలను మేము కూడా తవ్వాల్సి వస్తుంది.. జాగ్రత్త!" అంటూ నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. దీంతో వేదికపై విమర్శలు చేద్దామనుకున్న ఎమ్మెల్యేకు నిర్మలా జగ్గారెడ్డి దెబ్బకు గట్టి సమాధానం లభించినట్లయింది.

# సింగరేణి చరిత్రలో తొలిసారిగా అధికారుల రిలే నిరాహార దీక్షలు







**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా అధికారులు రిలే నిరాహార దీక్షలకు దిగారు. పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ (పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే)తో పాటు ఇతర పెండింగ్ డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) సింగరేణి శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేశారు.ఇప్పటికే జూన్ 17, 19, 22 తేదీల్లో భారీ ర్యాలీలు, మహాధర్నాలు నిర్వహించిన అధికారులు ప్రతిరోజూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ, అనంతరం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కోల్ ఇండియా అధికారులకు అమలవుతున్న పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీతో పాటు అన్ని సౌకర్యాలను సింగరేణి అధికారులకు కూడా వర్తింపజేయాలని నినాదాలు చేశారు.అయితే, ఇప్పటివరకు యాజమాన్యం లేదా ప్రభుత్వ స్థాయిలో ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో అధికారుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తమ సమస్యలు, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణను ప్రజలకు తెలియజేస్తూ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం నుంచి సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుటతో పాటు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు అధికారుల సంఘం ప్రకటించింది. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఉపాధ్యాయుడు లేడిబోయిన గోపాలరావు

**ఖమ్మం, నేటి శుభోదయ :** రఘునాథ పాలెం ఎంఈఓ జి రాములు మాట్లాడుతూ తాను ఏ పాఠశాలలో పనిచేసిన పాఠశాల అభివృద్ధి కాముకుడిగా ఉంటూ ఆ పాఠశాలను అభివృద్ధి పరచటంలో ముందు వరుసలో ఉంటూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చినటువంటి వ్యక్తి లేడిబోయిన గోపాలరావు అని రఘునాధపాలెం ఎంఈఓ జి రాములు అన్నారు. రఘునాధపాలెం మండల పరిధిలోని గణేశ్వరం ప్రాథమికోన్నత పాఠశాలలో లేడిబోయిన గోపాల్ రావు పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్థులు కలిసి గోపాల్ రావు సతీమణి కళావతి దంపతులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయుడిగా ఇదే పాఠశాలలో పని మణిచేస్తూ పాఠశాలను ఎంతో అభివృద్ధి పరిచారడని కొనియాడారు. గోపాల్ రావు ఏ పాఠశాలలో పనిచేసినా గ్రామంలోని ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరుస్తూ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల సంఖ్యను గణనీయగా పెంచడంలో ఎంతో కీలక పాత్ర పోషించే వాడని తెలిపారు. తను పనిచేసే పాఠశాలలో విద్యా బోధనకి పరిమితం కాకుండా దాతలు సహకారంతో పాఠశాలకు మౌళిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, స్కూల్ బ్యాగులు, టై , బెల్టులు , బూట్లు ఇప్పిస్తూ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేవాడిని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థుల పట్ల వీరు చూపిస్తున్న శ్రద్ధను గుర్తించిన



ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు 2024 సంవత్సరం సెప్టెంబర్ అయిదు న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డుతో సగౌరవంగా సత్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం బి శ్రీమన్నారాయణ, సర్పంచ్ బి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ వల్లూరి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పవిత్ర, ఆదర్శకమిటీ చైర్మన్ ఎం సుశీల , సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతురావు , సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ , సిపిఐ జిల్లా నాయకులు యర్రా బాబు , దొండపాటి రమేష్ , ఎస్టీయు జిల్లా మాజీ అధ్యక్షుడు వి మాధవరావు, ఎస్ జిపిఏటి జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కరామత్ ఆలీ , ఎస్ జిపిఏటి విశ్రాంత సబ్ రిజిస్ట్రార్ పెదమళ్ల సత్యం, మున్నూరుకాపు సంఘం నాయకులు ఆకులగాంధీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమించాలి

## - ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు దండి సురేష్

**ఖమ్మం, నేటి శుభోదయ :**

నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమించాలనిఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు దండి సురేష్ పిలుపునిచ్చారు స్థానిక ఖమ్మం సోమవారం నాడు గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంజిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోసురేష్ మాట్లాడుతూ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని ఆయన అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు.ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు జిల్లా నిర్మాణ





బాధ్యులు రావి శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని తక్షణమే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైనేపథ్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం దొంద వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ, గురుకులాలలో సమస్యలు తో విలయతాండం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ గురుకులాలలో కనీస వసతి సౌకర్యాలు కల్పించకపోతే ఆందోళన నిర్వహిస్తామని , విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 27వ మహాసభలు ఆగస్టు 20-21 తేదీల్లో సత్తుపల్లి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ,జిల్లా సహాయ కార్యదర్శిలు షేక్ నాగుల్ మీర, మనోజ్, ఆకాష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఏ గ్రేడ్ వడ్లను సాధారణ రకంగా మార్చితేనే బిల్లులా..?

## - రైతుల వడ్ల బిల్లులు నెలరోజులుగా పెండింగ్‌పై ఆగ్రహం

## - హెచ్ఆర్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహమ్మద్ హుస్సేని





**వికారాబాద్, నేటిశుభోదయ :** వికారాబాద్ జిల్లా ముజాహిద్‌పూర్ రైతుల వడ్ల కొనుగోలు వ్యవహారంలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సేవ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సేని ఆరోపించారు. రైతుల కష్టార్జిత పంటపై రైస్ మిల్లులు మరియు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముజాహిద్‌పూర్ కొనుగోలు కేంద్రం నుండి పంపిన వడ్లలో ఒక లారీలో మొత్తం 772 ఏ గ్రేడ్ బస్తాలు ఉండగా, వాటి నికర బరువు 308.80 క్వింటాళ్లుగా నమోదు అయ్యింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కో బస్తాలో 40 కిలోల 400 గ్రాములు మాత్రమే ఉండాలి. అయితే కొనుగోలు కేంద్రం సూచనల మేరకు రైతులు ఒక్కో బస్తాలో సుమారు 43 కిలోల వరకు నింపి పంపించారు.అయినప్పటికీ రైస్ మిల్లులో అదే 772 బస్తాలను 749 బస్తాలుగా నమోదు చేసి, 23 బస్తాలను తగ్గించడం బహిరంగ దోపిడీకి నిదర్శనమని హుస్సేని విమర్శించారు.అంతేకాకుండా పలు రైస్ మిల్లుల యజమానులు ఏ గ్రేడ్ వడ్లను సాధారణ రకంగా మార్చితేనే బిల్లులు చేస్తామని, లేదంటే బిల్లులు విడుదల చేయబోమని రైతులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఒక్కో లారీకి 18 నుండి 25 బస్తాల వరకు కోత విధిస్తున్నారని తెలిపారు.ఈ వ్యవహారంపై సంబంధిత జిల్లాల పౌర సరఫరా అధికారులను సంప్రదించినప్పటికీ, ప్రతి శాఖ బాధ్యతను మరో శాఖపై నెట్టివేస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతులకు సరైన సమాధానం ఇవ్వకుండా కార్యాలయాల చుట్టూ తిప్పడం దారుణమని అన్నారు.ఇది ఒక్క లారీ సమస్య కాదని, దాదాపు 7 నుంచి 8 లారీల రైతుల బిల్లులు నెలరోజులుగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీంతో అప్పులు చేసి సాగు చేసిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఏ గ్రేడ్ వడ్లను సాధారణ రకంగా మార్చాలని ఒత్తిడి తెచ్చే అధికారం రైస్ మిల్లులకు ఎవరు ఇచ్చారు? బస్తాల కోతకు బాధ్యులు ఎవరు? బిల్లులు ఎందుకు నిలిపివేశారనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని రైతుల పెండింగ్ బిల్లులను విడుదల చేయడంతో పాటు, బస్తాల కోత, గ్రేడ్ మార్పు, రైతులపై ఒత్తిడి మరియు అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుస్సేని కోరారు.

# పేదలు ఇంటి స్థలం అడిగితే అరెస్టు చేస్తారా

## - సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, నేటి శుభోదయ :** పేదలు ఇళ్ళ స్థలాలు అడగటం కోసం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వస్తే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించటాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజలకు మద్దతుగా వెళ్ళిన సత్తుపల్లి డివిజన్ ఇన్‌చార్జ్ మాచర్ల భారతి, డివిజన్ శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు జాజిరి శ్రీను, మోరంపూడి పాండు రంగారావుతో సహా అనేక మంది కార్యకర్తలను అరెస్టు చేశారన్నారు. సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, టౌన్ కార్యదర్శి సర్వేశ్వరరావు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజాబాబులను తెల్లవారకముందే ఇండ్ల నుండి అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్బంధించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. బేషరతుగా అరెస్టు చేసిన ప్రజలతో సహా నాయకులందరినీ విడుదల చేయాలని నున్నా పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. కాకర్లపల్లికి చెందిన పేదలు సంవత్సర కాలంగా ఎండిఓ నుండి కలెక్టర్ వరకు, ఎమ్మెల్యే, మంత్రి చుట్టూ తిరిగి అలసిపోయారన్నారు. సిపిఎం పార్టీ నాయకులు ఎన్‌టిఆర్ పాత కాలవ స్థలాన్ని చదును చేస్తే 15 వందల మందికి స్థలాలు ఇవ్వవచ్చు అని గుర్తించి, అధికారులు, మంత్రుల దృష్టికి తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అందరూ సానుకూలంగా స్పందించనా, స్థానిక కాంగ్రెస్ నాయకుల వత్తిడికి తలొగ్గి ఎమ్మెల్యే మట్టా రాగమయి స్థలాలు పేదలకు ఇవ్వకుండా అడ్డుకుంటుందని నున్నా ఆరోపించారు. పేదలందరికీ ఇళ్ళ స్థలాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

# రైతు సంక్షేమమే పాలకవర్గం లక్ష్యం



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** రైతు సంక్షేమమే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గం లక్ష్యమని నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య పేర్కొన్నారు. మండలం లోని వివిధ సొసైటీలలో సోమవారం సహకార వారోత్సవాలను నిర్వహించారు. రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. నేలకొండపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ రమణయ్య మాట్లాడారు...రైతులకు అనేక పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. సొసైటీల ద్వారా రుణాలు తీసుకుని ఆర్థికస్వావలంభన సాధించాలని సూచించారు. రైతులు రుణాల రికవరీ కూడ నూరు శాతం చెల్లించి సొసైటీ బలోపేతం'కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కనకబండి కనకరాజు, సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, కనపర్తి నాగేందర్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి 122 ఫిర్యాదులు




**నిజామాబాద్, నేటి శుభోదయ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ సురేష్,డీఆర్ఓ గీత,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్,డీపీఓ శ్రీనివాస్,డీఆర్డీఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.వేసవి సెలవుల అనంతరం విద్యా సంస్థలు తిరిగి ప్రారంభం అయిన నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు,మండల విద్యాధికారులు క్షేత్రస్థాయిలో విధిగా సందర్శిస్తూ సౌకర్యాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధర్పల్లిలో కన్నుల పండుగ గా గంగమ్మ తల్లి పల్లకి సేవ



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గంగమ్మ తల్లి పల్లకి సేవ సోమవారం ఘనంగా నిర్వహించారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జరిగింది . భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దేవి పారాయణం నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు , పాడి పంటలు సమృద్ధిగా పండి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెలిమిల శ్రీనివాస్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## జీడబ్ల్యూఎంసి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తేజావత్ వెంకన్న



**వరంగల్, నేటి శుభోదయ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్‌గా తేజావత్ వెంకన్న నాయక్ సోమవారం ప్రధాన కార్యాలయంలో అధికారంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా పనిచేసిన ఆయనను ప్రభుత్వం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించింది. ఈ నియామకంతో ఇప్పటివరకు ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు.కొత్త కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం వెంకన్న మాట్లాడుతూ, నగర సమగ్ర అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి వరంగల్ నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని, డివిజన్ల వారీగా పర్యటిస్తానని తెలిపారు.

## పొలం గట్టుపైనే పల్స్ పోలియో..

### - చిన్నారులకు చుక్కలు వేసిన ఏఎన్ఎం స్వప్న సేవాభావం

**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :** సిరికొండ మండలంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో తొలి రోజు 95.6 శాతం మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా, రెండో రోజు ఇంటింటి సర్వే ద్వారా మిగిలిన చిన్నారులను గుర్తించి వ్యాక్సిన్ అందించే కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ సిబ్బంది చేపట్టారు.ఈ సందర్భంగా పెద్ద వాల్గొట్ ఆరోగ్య ఉపకేంద్రానికి చెందిన ఏఎన్ఎం స్వప్న సేవాభావం ప్రత్యేకంగా నిలిచింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి వరినాట్ల పనుల కోసం వచ్చిన వలస కూలీలు తమ చిన్నారులను వెంట తీసుకుని పొలాల్లోనే పనులు చేస్తుండటాన్ని గుర్తించిన ఆమె, సిరికొండ–చిన్న వాల్గొట్ రహదారి సమీపంలోని వ్యవసాయ పొలాలకు నేరుగా వెళ్లారు.కూలీలకు పోలియో వ్యాధి ప్రమాదాలు, వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన అనంతరం, "రెండు చుక్కలు – నిండు జీవితానికి" అనే సందేశాన్ని గుర్తుచేస్తూ వ్యాక్సిన్ బాక్స్‌ను పొలం వద్దకే తీసుకెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఆరోగ్య సిబ్బంది చూపిన ఈ చొరవను చూసిన రైతులు, వలస కూలీలు హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, సేవా తత్పరతకు నిదర్శనంగా ఏఎన్ఎం స్వప్న వ్యవహరించారని స్థానికులు ప్రశంసించారు.ప్రతి చిన్నారికి పోలియో రక్షణ కల్పించాలనే లక్ష్యంతో అందుబాటులో లేని పిల్లలను వెతికి మరీ వ్యాక్సిన్ అందించడం ఆరోగ్య శాఖ సేవాభావానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో అంకితభావంతో పని చేసిన ఏఎన్ఎం స్వప్న సేవలకు మన వార్త



ప్రత్యేక అభినందనలు తెలిపింది

## దేవుని వార్త రాయడమే తప్పా..?

### విలేఖరిపై ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆగ్రహం.. అగ్ర కుల అహంకారమా?

**వికారాబాద్, నేటి శుభోదయ :** కుల్కచర్ల మండల పరిధిలో జరిగిన ఒక ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే విలేఖరిపై ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఆగ్రహం వ్యక్తం చేయడం పలు ప్రశ్నలకు దారితీసింది.ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీపాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెలా జరిగే గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఈసారి వర్ష పరిస్థితుల కారణంగా భక్తుల అనుకూలత మేరకు ఉదయం వేళ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక విలేఖరి వార్తగా ప్రచురించడంతో వివాదం తలెత్తింది.వార్త రాసిన విషయంపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఫోన్ ద్వారా విలేఖరిని సంప్రదించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. "మాకు తెలియకుండా ఈ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారు? మా అనుమతి లేకుండా వార్తలు ఎలా రాస్తారు?" అంటూ ప్రశ్నించినట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారంలో కుల ప్రస్తావన రావడం మరింత వివాదాస్పదమైంది. "పైనుంచి కిందివరకు అంతా మా వారే" అన్న వ్యాఖ్యలు చేయడం ద్వారా కుల ఆధిపత్య భావజాలం బయటపడిందని బాధిత విలేఖరి ఆరోపిస్తున్నారు. ఒక దేవాలయానికి సంబంధించిన వార్త రాసినందుకు విలేఖరిపై ఇలా ఒత్తిడి తేవడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించాల్సిన సమయంలో విద్యార్థులకు బోధన పక్కనపెట్టి, విలేఖరిపై ఒత్తిడి తేవడం బాధ్యతారాహిత్యమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనభై



సంవత్సరాలు పూర్తవుతున్నా సమాజంలో ఇంకా కుల వివక్ష భావాలు కొనసాగుతుండటం ఆందోళనకరమని ప్రజలు పేర్కొంటున్నారు.వార్త రాయడం విలేఖరి హక్కు. ప్రజలకు సంబంధించిన అంశాలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. అలాంటి పరిస్థితుల్లో విలేఖరులపై బెదిరింపులు, ఒత్తిడులు రావడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి నిజానిజాలు తెలుసుకుని, విలేఖరులకు రక్షణ కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## త్రివేణి స్కూల్ లో ఘనంగా బ్లూ కలర్ డే వేడుకలు

**ఖమ్మం, నేటి శుభోదయ :** చిన్నారుల్లో రంగులపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రకృతిపై ప్రేమ, పరిశుభ్రత, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చే లక్ష్యంతో త్రివేణి స్కూల్‌లో "బ్లూ కలర్ డే" ను ఉత్సాహంగా నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు నీలం రంగు దుస్తులు ధరించి ఆకర్షణీయంగా పాల్గొన్నారు. నీలం రంగుకు సంబంధించిన బెలూన్లు, పూలు, సముద్రం, ఆకాశం, నీటి వనరులు వంటి వస్తువులతో పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. విద్యార్థులు నీలం రంగు ప్రాముఖ్యతను తెలియజేస్తూ పాటలు, నృత్యాలు, ప్రసంగాలు, చిత్రలేఖనం, రైమ్స్ వంటి కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నీలం రంగు శాంతి, విశ్వాసం, ఐక్యత, విశాలత, జ్ఞానం మరియు ఆత్మవిశ్వాసానికి



ప్రతీక అని తెలిపారు. ఆకాశం, సముద్రం వంటి ప్రకృతి అందాలను గుర్తుచేసే నీలం రంగు పిల్లల్లో సృజనాత్మకతను, ఏకాగ్రతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారులలో రంగులపై అవగాహనతో పాటు సామాజిక నైపుణ్యాలు, వేదికపై మాట్లాడే ధైర్యం, సృజనాత్మకతను అభివృద్ధి చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నారులతో కలిసి వివిధ వినోదాత్మక ఆటలు నిర్వహించి, బ్లూ కలర్‌కు సంబంధించిన వస్తువులను పరిచయం చేశారు. విద్యార్థుల ఉత్సాహం,




తల్లిదండ్రుల సహకారం కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి.కిడ్స్ ఇంచార్జ్ స్వప్న, ఈ ప్రోగ్రామ్ లో పాల్గొన్న ప్రతిఒక్క విద్యార్థినీ మరియూ తల్లిదండ్రులని అభినందిస్తూ భవిష్యత్తులో జరిపే ప్రోగ్రాం లలో కూడా ఇంకా ఉత్సాహం గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములను ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలి

### - జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తండా వాసి పుష్పావతి

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** దేవాలయం భూములను ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు మంగాపురం తండా వాసి ధీరావత్ పుష్పావతి కోరారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు దేవాదాయ శాఖ అధికారులను కలిసి వినతి ప్రతాలను అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు... మంగాపురంతండా (రేగులగడ్డతండా) కు చెందిన తామంతా దేవాలయం భూములనే నివాసం ఉంటున్నామన్నారు. ఆ భూములను నిబంధనలకు లోబడి కాపాడుకుంటున్నామన్నారు. కానీ ఇటీవల కొంత రాజకీయాల కోరకు ఆ భూముల విషయంలో రాజకీయాలు చేస్తున్నారని... దీని వలన గందరగోళంగా మారిందన్నారు. కావాలనే తమ కుటుంబం పై ఆసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో వేసిన సీసీ రోడ్డుపై గేదెలు కట్టేస్తున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ విషయం పై ఫిర్యాదు చేశామని తమను ఆక్రమణదారులు గా కొంత మంది చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రోడ్డు ఆక్రమణ పై సమగ్ర విచారణ చేసి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. దేవాలయం భూములను కాపాడేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దుర్మార్గపు రాజకీయాలు చేసే వారు ఖబార్దర్ అని హెచ్చరించారు. తాము సేవ చేయటం తప్ప...చెడు చేయటం తెలియదన్నారు. అలాంటి వారి పై నిందలు వేయటం వలన మానసికంగా ఆందోళన కు గురి చెందా



మన్నారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచించారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

- బలమైన సాక్ష్యాధారాలతో నేరాన్ని రుజువు చేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్



**సంగారెడ్డి, నేటి శుభోదయ :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి సంగారెడ్డి ఫ్యామిలీ కోర్టు, నాల్గవ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి శ్రీ ఎం. సతీష్ కుమార్ గారు నిందితునికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు మొత్తం రూ.2,200 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళితే, కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.134/2024, ఎస్.సి. నెం.22/2025, భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 103, 118(1), 238 కింద నమోదు చేసిన కేసులో నిందితుడు పద్మటి అశోక్ రెడ్డి (32), మునిదేవునిపల్లి గ్రామం, కొండాపూర్ మండలం, నిందితుడు భూమి అమ్మిన విషయమై అడ్డుకోవడంతో తన తండ్రి పద్మటి మాధవరెడ్డిని హత్య చేసినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. ఈ కేసులో పోలీసులు శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు నిర్వహించి, పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించడంతో పాటు, ప్రభుత్వ న్యాయవాది సమర్థవంతమైన వాదనలు వినిపించడంతో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించబడిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో ప్రభుత్వ తరపున సమర్థవంతంగా వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. శ్రీరాములు, కేసు నమోదు చేసిన అప్పటి ఎస్‌హెచ్‌ఓ సి. హరిశంకర్ గౌడ్, దర్యాప్తు అధికారి ఎస్. చంద్రయ్య, అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, తుది దర్యాప్తు పూర్తి చేసి అభియోగ పత్రం దాఖలు చేసిన డి. వెంకటేష్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ కె. సోమేశ్వరి, కోర్టు డ్యూటీ అధికారులు బసవరాజ్, కె. వెంకటేశ్వర్, లైజనింగ్ అధికారి కె. సత్యనారాయణ, ఎస్.ఐ., తదితరులను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.

# ఉపాధ్యాయునికి విశ్రాంతి ఉండదు
## - ఎస్వీఐటీ పీడీ పండరీ



**సికింద్రాబాద్, నేటి శుభోదయ :** ఉపాధ్యాయునికి విశ్రాంతి ఉండదని ఎస్వీఐటీ పీడీ పండరీ అన్నారు. సోమవారం సికింద్రాబాద్కళాసీగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర స్కూల్ అసిస్టెంట్ తుమ్మ శైలేందర్ పదవీవిరమణ చేశారు. ఈ కార్యక్రమానికి మ ఖ్య అతిదిగా హాజరైన పండరీ మాట్లాడుతూ... శైలేందర్ చిన్నప్పటి నుండి ఎంతో కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి అని, విద్యపై మక్కువతో 30 సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ.... భారతీయ విద్యా శిక్షాక్ సేవా దళ్ పేరిట ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని, 1996లో విద్యాశాఖలో చేరిన శైలేందర్ మల్లెపల్లి, తాడ్ బంద్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి 2012లో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది ఆలియ. బోరబండ ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేసి చివరికి తాను పుట్టిన ప్రాంతమైన రాంగోపాల్ పేట్ డివిజన్ లోని కళాసీ గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేయడం అమోఘమని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతిబాయి. పూర్వ హెచ్ఎం యాకూబ్ చారి. హస్మత్ పేట్ జిల్లా పరిషత్ హెచ్ఎం విజయసింహ, ఎస్ టి యు మండల అధ్యక్షులు భూపాల్, పిఈటి రమేష్ గౌడ్, ఇతర ఉపాధ్యాయులు, టి ఆర్ టి ఎఫ్, ఎస్ టి యు తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు. బందువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలిచ్చింది
## - నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలను లాక్కుంటుంది

- 19 ఏళ్ల అన్యాయం పేదలకు న్యాయం కావాలి
- 60 గజాల స్థలాల పట్టాలు వెంటనే పంపిణీ చేయాలి
- టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం నాయకులు బేగరి రాజు
- టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివ శంకర్
- టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు యండి అన్వార్ ఖాన్
- మొయినాబాద్ ప్రజల శాంతియుత ఉద్యమానికి టిఆర్ఎస్ మద్దతు



**మొయినాబాద్, నేటి శుభోదయ :** మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 60 గజాల స్థలాల కోసం రిలే నిరాహార దీక్ష నాల్గవ రోజు సందర్భంగా మొయినాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సభాధ్యక్షులు కట్టమీద శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్, టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు బ్యాగరి రాజు మాట్లాడుతూ,2007లో మంజూరైన 60 గజాల ఇంటి స్థలాల పట్టాలు ఇప్పటికీ అందకపోవడం పేదల పక్షాన ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు 19 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ హక్కును ఇకపై ఆలస్యం చేయకుండా తక్షణమే అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గృహ స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలి. పేదలకు న్యాయం జరగాలి.ఈ ఉద్యమం శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి స్థలం చూపించాలని లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు షేక్ మహ్మద్ నూర్ భాయ్, తెలంగాణ జాగృతి మొయినాబాద్ మండల అధ్యక్షులు నాగేష్,ఏనుగుల సంజీవరెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్,బొక్క రవీందర్ రెడ్డి కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, దర్శన్ గౌడ్, యండి యూనుస్,బోనాల ప్రభాకర్, గాండ్ల సంతోష్ కుమార్, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిర్వాకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల హాజరు అవకతవకల పై విచారణ



**మొయినాబాద్, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల గ్రామ సచివాలయంలో ఉపాధి హామీ కూలీల హాజరుపై సోమవారం ఏపీడీ ఓంపాల్, ఫైనాన్స్ మేనేజర్ లక్ష్మీప్రసాద్ విచారణ చేపట్టారు. పత్రికలో వచ్చిన కథనంపై కూలీలు పనికి హాజరయ్యారా లేదా అనే అంశాన్ని వ్యక్తిగతంగా ఆరా తీశారు. పనుల అమలులో పారదర్శకత, నిబంధనల పాటింపును పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు

# "సర్" ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ పత్రాలను ఇంటింటికీ పంపిణీలో పురపాలక వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్





**వరంగల్, నేటి శుభోదయ :** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(సర్)కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవం తంగా నిర్వ హించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు,రాజకీయ పార్టీ లు సమన్వయంతో పని చేయాలని పురపాలక సంఘం పరకాల వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్ సూచించారు. హనుమకొండ జిల్లా పురపాలక సంఘం పరకాల పట్టణంలో 4వ వార్డు 51 బూత్ లో ఎన్యూమరేషన్ ఫారం సమర్పించే సౌకర్యాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పిం చింది. ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బూత్ స్థాయి అధికారు(బీఎల్‌వో)లు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను సోమవారం 4వ వార్డు కౌన్సిలర్,వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దివ్య విద్యాసాగర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోందని ఆయన అన్నారు.ఈ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ) నేరుగా ఓటర్ల ఇళ్లకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుంటారు.అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడం, మరణించిన వారి లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి పేర్లను తొలగించడం, అలాగే ఓటరు కార్డులలోని తప్పులను సవరించడం ఈ ఇంటింటి సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ సమయంలో ఓటర్లు తమ పేరును ధృవీకరించుకోవడానికి లేదా సవరణల కోసం అధికారులకు ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ , చిరునామా ఆధారాలను చూపించాల్సి ఉంటుందని ఆయన ఓటర్ దరఖాస్తారులను కోరారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పోరండ్ల వేణు, 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,51వ బూత్ బీఎల్ఏ బొచ్చు కుమార్, బిఎల్ఓ సునీత, ఏకు హరి, ఓటర్ దారులు పెండెల సమ్మక్క పోచయ్య,హుస్సేన్ రమేష్ పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి - కాంగ్రెస్ నాయకులు



**కేశంపేట, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా కేశంపేట మండలం కోనాయిపల్లి గ్రామంలో ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్‌లు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, కేశంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, మాజీ మండల అధ్యక్షుడు గూడ విరేష్ పాల్గొని ప్రజలకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారు తమ పేరు, చిరునామా, కుటుంబ వివరాలు, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఒకసారి పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. గ్రామాల్లో అర్హులైన ఒక్కరూ ఓటరు జాబితాకు దూరం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నర్సింహరెడ్డి, గ్యార సురేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాఘ పౌర్ణమి వేళ గంగమ్మ తల్లి ఆలయంలో భక్తి పారవశ్యం

**ప్రత్యేక పూజలు, అన్నసత్రం నిర్వహించిన ఆలయ కమిటీ**

**శోభాయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామస్థులకు పిలుపు**



**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :** సిరికొండ మండల కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై వెలసిన గంగమ్మ తల్లి ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా సోమవారం గంగపుత్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నసత్ర కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సాయంత్రం నిర్వహించే శోభాయాత్రతో పాటు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గంగమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్, సతీష్, అమర్, గంగాధర్, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ చదువు కొరకు సుమారు 3000 ఆర్థిక సహాయం




**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం పట్టణ సీనియర్ ఫొటో గ్రాఫర్ కొల్లా రామారావు కుమార్తె జాన్సీ కు కంప్యూటర్ కోర్సు కొరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్ తన సొంత డబ్బులను సాయంగా అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర వేములూరి, జిల్లా కోశాధికారి తిరుపతిరావు పాల్గొన్నారు.

# ఘణాపూర్‌లో శివరామ దుర్గా క్షేత్ర ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహణ




**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘణాపూర్ గ్రామంలో శివరామ దుర్గా క్షేత్ర ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అఖిల భారతీయ ధర్మజాగరణ సహ ప్రచారక్ ఆలే శాంజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ వ్యవస్థాపకుడు వెంకటయ్య గౌడ్ కుమారుడిని అభినందిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి, మోహన్ రెడ్డి రాఘవేందర్, భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాతృభాషలో విద్యాబోధన ద్వారానే మేధోవికాసం

**ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ :** మాతృభాషలో విద్యాబోధన ద్వారానే మేధస్సు వికసిస్తుందని, ఆలోచనాశక్తి మరియు సృజనాత్మకత పెంపొందుతాయని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందులోని విజ్ఞాన్ విద్యాసంస్థలో సోమవారం 'మాతృభాషలో విద్యాబోధన– ఆవశ్యకత' అనే అంశంపై ప్రత్యేకంగా నిర్వహించిన సెమినార్లో ఆయన మాట్లాడుతూ తెలుగును బోధనా మాధ్యమంగా కొనసాగించటం వల్ల కలిగే ప్రయోజనాలకు వివరించారు. పిల్లలు పుట్టినప్పటి నుండి ఇల్లు, కుటుంబం, పరిసరాలలో మాతృభాష (తెలుగు )ను వింటూ పెరుగుతారని, వారి మెదడు ఆ భాషకు అలవాటుపడి ఉంటుందని తెలిపారు. కొన్ని పరిశోధనల ప్రకారం మాతృభాషలో విద్యనభ్యసించిన వారిలో అవగాహనతో కూడిన విమర్శనాత్మక ఆలోచనాశక్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. అంతర్జాతీయ విద్యానిపుణులతో పాటు భారత ప్రభుత్వం కూడా నూతన జాతీయ విద్యా విధానం ద్వారా మాతృభాషలోనే ప్రాథమిక విద్య కొనసాగాలని సిఫారసు చేస్తున్నదని, మాతృభాష పునాది బలంగా గల పిల్లలు ఇతర భాషలను కూడా అలవోకగా నేర్చుకోగలరని అభిప్రాయపడ్డారు. మాతృభాషలో విద్యాభ్యాసం ఆత్మవిశ్వాసంతో కూడిన విషయావగాహనకు ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. మాతృభాష అనేది కేవలం మాట్లాడే భాష కాదని అది ఒక సజీవ ఆలోచన విధానమని, దీని ద్వారానే మన సాంస్కృతిక వారసత్వం తర్వాతి తరాలకు అందుతుందని తెలియజేశారు. కనీసం ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమంలో చదువుకుంటూ రెండవ భాషగా ఇంగ్లీషును నేర్చుకోవాలని సూచించారు. చైనా, జపాన్, సింగపూర్ మరియు దక్షిణ కొరియా దేశాల్లో ఖచ్చితంగా వారి మాతృభాషలోనే విద్యాబోధన సాగుతుందని గుర్తు చేస్తూ ఆయా దేశాలు ఎంతగా అభివృద్ధి చెందాయో వివరించారు.

# అనుమతి లేకుండా చెట్ల నరికివేత

## - లక్ష రూపాయల జరిమానా విధించిన అటవీశాఖ అధికారులు







**నిజామాబాద్, నేటి శుభోదయ :** ఆంధ్రనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వైకుంఠ ధామం వద్ద వందకు పైగా చెట్లను ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా పది రోజుల క్రితం గ్రామ పంచాయతీ సిబ్బంది,సంబంధిత వ్యక్తులు నరికివేయడం జరిగింది.ఈ విషయమై ఫిర్యాదు అందిన వెంటనే అటవీ శాఖ స్పందించి, నందిపేట మండల ఎంపీడీవోతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించింది.ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి,నరికివేయబడిన చెట్ల వివరాలను సేకరించి అటవీశాఖ ఉన్నతాధికారులకు నివేదించడం జరిగింది.ఈ ఘటనను అటవీశాఖ ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి,అనుమతి లేకుండా చెట్లను నరికినందుకు సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బందిపై రూ.1,00,000 (ఒక లక్ష రూపాయల) జరిమానా విధించడం జరిగింది.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు స్పష్టం చేసినది ఏమనగా,ఏ ప్రాంతంలోనైనా,అది ప్రభుత్వ స్థలం అయినా,ప్రైవేట్ భూమి అయినా, పంట పొలం అయినా లేదా ఇంటి పరిసర ప్రాంతం అయినా సర,సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ఒక్క చెట్టును కూడా నరికివేయరాదని తెలిపారు.అనుమతి లేకుండా చెట్లను నరికినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరుణ్ కుమార్ హెచ్చరించారు.అలాగే,ఎక్కడైనా అక్రమంగా చెట్లను నరికివేస్తున్నట్లు గమనించినట్లయితే వెంటనే సమీప అటవీశాఖ కార్యాలయానికి లేదా రేంజ్ కార్యాలయానికి సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కోరారు.చెట్ల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అటవీశాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# మనిషి ఆరోగ్యానికి త్రాగునీరు అత్యంత ప్రాముఖ్యమైనది

## - మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి



**షాద్నగర్, నేటి శుభోదయ :** మనిషి ఆరోగ్యంగా ఉండటానికి స్వచ్ఛమైన త్రాగే నీటిని గ్రామంలో ప్రతి ఇంటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని అందించలని గ్రామ ప్రజలకు తాగునీటి కష్టాలను తొలగించాలని మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఇరిగేషన్ ఏఈ మోయిన్ ఆధ్వర్యంలో సర్పంచ్ నరసింహారెడ్డి తో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు,ప్రతి కుటుంబానికి ఆరోగ్య జల అర్పణ దివాస్ పై భరోసా కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జల అర్పణ దివాస్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతా నివాసాల వారికి తాగునీరు అందించాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు.జీవనానికి సరిపడే తాగునీటిని ఇంటి వద్దకే సరఫరా చేస్తూ మహిళల నీటి కష్టాలు తీరుస్తున్నామని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విక్రం రెడ్డి, ఉప సర్పంచ్ స్వరూప,వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి, స్వాతి రాజేష్, వరుణ్ గౌడ్,సురేందర్ రెడ్డి, సంతోష మధుసూదన్ రావు, నాయకులు జార్జిరెడ్డి,పాపిరెడ్డి, దయానంద రెడ్డి,సుదర్శన్, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## - అంబటి ప్రభాకరు రెడ్డి



**షాద్నగర్, నేటి శుభోదయ :** షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం ఎస్ బి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మండల సీనియర్ నేత అంబటి ప్రభాకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ఎస్.బి. పల్లి గ్రామంలో కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎమ్మె బాలరాజును, ఉపాధ్యక్షుడిగా దండు జంగయ్య, అంజయ్యను,వర్కింగ్ ప్రెసిడెంట్ బుడుగు విజయ్, ప్రధాన కార్యదర్శి మన్నే మల్లేష్, కార్యదర్శులు కానుగుల శ్రీనివాస్, పిల్లోని గూడెం హనుమంతు, సహాయ కార్యదర్శులు,ఏసమోని రమేష్, నరసింహ, ప్రచార కార్యదర్శులు ఎమ్మె కోటయ్య అంబటి శేఖర్, కోశాధికారిగా బడుగు బిక్షపతి,పార్టీ గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా అంబటి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ గా దాసరి సురేష్ ను కార్యకర్తలు బలపరుస్తూ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి, ప్రభాకర్ మాట్లాడుతూ.. పార్టీ నమ్ముకుని పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన నాయకత్వం శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ ఎమ్మె వెంకటయ్య,వార్డు సభ్యులు లింగారం సంతోష సురేష్ గౌడ్, అంబటి మానస రమేష్,అంబటి నందు, దాసరి రమేష్,మాజీ కోప్షన్ సభ్యులు,కార్యకర్తలు పాల్గొని నూతన కమిటికి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ ఉప కేంద్రాలలో కెపాసిటర్ బ్యాంక్ లు ఏర్పాటు

**నిజామాబాద్, నేటి శుభోదయ :** సోమవారం ఏఆర్పి క్యాంప్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో కెపాసిటర్ బ్యాంక్ ఏడిఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్ సాంకేతికంగా ప్రారంభించారు. దీని ఏర్పాటుతో వ్యవసాయదారులకు నాణ్యమైన సరఫరా అందుతుందని అన్నారు. కెపాసిటర్ బ్యాంకులతో ఓల్టేజ్ పెరుగుతుంది,33kv లైన్ లాస్స్ తగ్గుతాయి. వర్ ట్రాన్స్ఫర్మర్ పై భారం తగ్గుతుంది అన్నారు. సిఎండి ఆదేశాల మేరకు 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలలో కెపాసిటర్ బ్యాంక్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈరోజు కల్లూరు శ్రీనగర్ ఏ ఆర్ పి క్యాంప్ విద్యుత్ ఉప కేంద్రాల్లో ప్రారంభించారు. ఇప్పటివరకు నిజామాబాద్ జిల్లాలో మొదటి విడతలో 31,రెండో విడతలో 11, మూడో విడతలో 41 కెపాసిటర్ బ్యాంక్స్ జిల్లాలోని విద్యుత్ ఉప కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, స్థానిక లైన్మెన్ సాయిబాబా, సిల్వెల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.



## పోలీస్ ప్రజావాణిలో 39 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్

**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.


ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## రోడ్లపై కేజ్ వీల్స్ తో ట్రాక్టర్లు తిరగడం నిషేధం

**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశానుసారం నందిపేట్,డొంకేశ్వర్ మండలాల రైతులకు,ట్రాక్టర్ కేజీవిల్ ఓనర్లకి పోలీసు వారీ విజ్ఞప్తి,కేజీవీల్ తో డైరెక్ట్ గా రోడ్డుపై తిరగడం చట్ట రీత్యా నేరం,కేజీవీల్ లు డైరెక్ట్ గా పట్టీలు లేకుండా బిటి (డంబార్) రోడ్డుపై తిరగడం వల్ల రోడ్లు డ్యామేజ్ అవుతాయి,అలా తిరుగుతూ మాకు దొరికితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని నందిపేట్ ఎస్సై వినయ్ తెలిపారు.




## జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

**- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు**

**- ఘనంగా టియుడబ్ల్యుజె (ఐజెయూ) భద్రాచలం డివిజన్ మహాసభ**




**భద్రాచలం, నేటి శుభోదయ :** సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని రాఘవ నిలయం ( రెడ్డి సత్రం) నందు జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యుజె – ఐజెయూ) భద్రాచలం డివిజన్ మహాసభ ఆ యూనియన్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. వి. రమణారెడ్డి,జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జునుమాల రమేష్ ల సమక్షంలో విజ్జిగిరి రాజా కిరణ్ సభాక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిజం రంగంలో పనిచేస్తున్న విలేకరుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమ కార్యక్రమాల అమలుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

**ఘనం గా టియుడబ్ల్యుజె (ఐజెయు) భద్రాచలం డివిజన్ మహాసభ**

అనంతరం యూనియన్ భద్రాచలం డివిజన్ మహాసభ జరిగింది. అధ్యక్షుడిగా భూక్య రంజిత్ నాయక్, ఉపాధ్యక్షులుగా బండారి మహేష్ యాదవ్, కాటా సత్యం, పందేలపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా పరుచూరి రవీంద్రబాబు, సహాయ కార్యదర్శులుగా షేక్ ఖాసిం, పసుపులేటి బాబు, కోశాధికారిగా బొల్లె రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా విజయ్, బోళ్ళ వినోద్, సతీష్, వాకచర్ల శ్రీనివాసరావు, అనిల్, వెంకట్, గోసుల వెంకటేశ్వరరావులు ఎంపికయ్యారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా శ్రీహరి, టివి 5, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, క్యూ న్యూస్, పాకాల శివగౌడ్, ఎస్ డి న్యూస్, కార్యదర్శిగా జయరాం, 10 టివి ,సహాయ కార్యదర్శిలుగా కాసబోయిన మోహన్ రావు, ప్రైమ్ న్యూస్, జెట్టి రామకృష్ణ, టివి 999, కోశాధికారిగా బాల కిరణ్, ఎబిఎన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అన్వేష్ రెడ్డి, ఆర్ టివి, కార్యవర్గ సభ్యులుగా రామ లక్ష్మణ్, జగన్ 8 టివి లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు, పలువురు ప్రముఖులు, భద్రాచలం డివిజన్ లోని మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ లో యూనియన్ పటిష్టతకు శక్తివంచన లేకుండా కార్యవర్గం కృషి చేయాలని సూచించారు.

## ఇంటర్వ్యూ లేకుండా రాత పరీక్ష ద్వారా భర్తీ చేయాలి

**- కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన టిఆర్ఎస్ నాయకులు బొచ్చు రాజు స్వేరో**



**వరంగల్, నేటి శుభోదయ :** రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్, సహాయకుల పోస్టుల భర్తీకి ఇంటర్మీడియట్ విద్యార్హతను సర్కార్ తప్పనిసరి చేసింది. అలాగే ఈ పోస్టులను ఇంటర్వ్యూ ఆధారంగా భర్తీ చేయనుంది. అందుకు.ఇంటర్వ్యూ విధానాన్ని రద్దు చేయాలని రాత పరీక్ష విధానాన్ని అమలు చేయాలని వరంగల్ కంటెస్టెంట్ ఎంపీ బొచ్చు రాజు స్వేరో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చౌహత్ బాజ్‌పాయ్ ( ఐఏఎస్ ).కు ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. అనంతరం రాజు మాట్లాడుతూ..రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 15,982 టీచర్, సహాయకుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా జిల్లాల వారీగా నోటిఫికేషన్లు జారీ చేయగా,ఈసారి ఇంటర్మీడియట్‌ను కనీస అర్హతగా నిర్ణయించడంతో పాటు ఇంటర్వ్యూ విధానాన్ని కూడా ప్రవేశపెట్టింది. స్థానిక మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారు.ఈ నియామకాల్లో ఇంటర్ మార్కులు, ప్రత్యేక వర్గాలకు వెయిటేజీ, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరగనుంది.. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నేతలకు వారి యొక్క కార్యకర్తలకు ఇచ్చే అవకాశం ఉన్నందున డబ్బులకు అమ్ము కునే పోస్టులు అవకతవకలు జరిగే అవకాశం ఉందని ఈ విషయాన్ని కలెక్టర్ ఆలోచించి ప్రభుత్వానికి చేరవేసే విధంగా చూడాలని కోరారు. ఇందునుబట్టి టీచర్, సహాయకుల కు రాత పరీక్ష విధానాన్ని అమలు చేయాలని కలెక్టర్ కు వివరించారు.

**ఎంపిక విధానం:**

అభ్యర్థుల యొక్క విద్యా అర్హతలు, స్థానిక రిజర్వేషన్లు మరియు స్థానికత ఆధారంగా ఎంపిక కమిటీ తుది జాబితాను తయారు చేయాలి.స్థానిక నివాసం: అభ్యర్థి తప్పనిసరిగా ఆయా అంగన్వాడి కేంద్రం పరిధిలోని (గ్రామం/వార్డు) స్థానిక శాశ్వత నివాసి అయి ఉండాలని పేర్కొన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు మరియు సహాయకుల భర్తీ ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగా లేదా స్థానిక కమిటీ సిఫారసుల మేరకు వారికి రాత పరీక్ష ద్వారా పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారురాష్ట్రంలో గ్రూపు పరీక్షలు రాసిన వారికి ఇంటర్వ్యూ లేదు. కానీ అంగన్వాడి టీచర్లకు ఎలా ఇంటర్వ్యూ చేస్తారని ప్రశ్నించారు.రాష్ట్రంలో మహిళలకు నిరుద్యోగ యువతీ యువకులకు ఒక అవకాశం కల్పించాలని. అలాగే వారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా పరిగణించాలని రాజు విన్నవించారు.

## గూడూరులో ఎన్యూమరేషన్ పారాల పంపిణీలో పాల్గొన్న టిఆర్ఎస్ కార్యకర్తలు

**షాద్ నగర్, నేటి శుభోదయ :** ఓటరు జాబితాలో ప్రతి ఓటరు తన పేరు చిరునామా వయస్సు ఇతర వ్యక్తిగత వివరాలను స్వయంగా పరిశీలించుకుని ఏవైనా తప్పులు లేదా మార్పులు అవసరమైతే వెంటనే సంబంధిత అధికారుల ద్వారా సవరించుకోవాలని బూతు లెవెల్ ఆఫీసర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సూచించారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని సరైన ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని పేర్కొన్నారు అందువల్ల ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించి అవసరమైన సవరణలు మార్పులు లేదా కొత్తగా నమోదు వంటి ప్రక్రియలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కోరారుఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బీఎల్‌వోలు కు ప్రజలు పూర్తి సహకారం అందించాలని అవసరమైన పత్రాలను అందించి ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఓటరు తన వివరాలను స్వయంగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత ఖచ్చితమైన ఓటరు జాబితా పారదర్శక



ఎన్నికలకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్ రజిని,బీఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు సురేష్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ బి.సత్తయ్య, ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,వార్డు సభ్యులు,మీసాల స్వప్న సదానందం, మైలారం శ్రీదేవి దయానంద్,గుండు జ్ఞానేశ్వర్,గుండు నారాయణ,హేమత్ అలీ పాల్గొన్నారు

## వసతులు లేకున్నా.. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు

- ❖ జిల్లాలో స్టేడియాన్ని నిర్మించాలి.
- ❖ ఒలంపిక్ రన్ ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్..

**నిజామాబాద్, నేటి శుభోదయ :** జిల్లాలో క్రీడాకారులకు వసతులు లేకున్నా ఆయా క్రీడాంశాల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపిక్ రన్ ను నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా వద్ద క్రీడా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఒలంపిక్స్ అంటే కేవలం క్రీడలు మాత్రమే కాదని ప్రపంచ దేశాల మధ్య స్నేహం శాంతి బాధ్యతకు ప్రతీక అన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైనికి క్రీడలు ఎంతో అవసరమన్నారు.క్రమశిక్షణ అంకితభావం జట్టు భావన క్రీడల ద్వారా అలవాడతాయన్నారు.జిల్లాలో సరైన సౌకర్యాలు లేవని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్టేడియం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇప్పటికే అనేకసార్లు మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు.పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ చొరవ తీసుకొని స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలన్నారు.జిల్లా నుంచి అంతర్జాతీయ క్రీడాకారులు గూగులోతు సౌమ్య,ఎండల సౌందర్య,హుసాముద్దీన్ తదితరులు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు.కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మేయర్ కూరగాయల ఉమారాణి,ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు భక్తవత్సలం,బొబ్బిలి నర్సయ్య,ఆయా క్రీడా సంఘాల ప్రతినిధులు,బిజెపి కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి అర్హుడు తన ఓటు హక్కును కాపాడుకోవాలి

**- మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

**కేశంపేట, నేటి శుభోదయ :** ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా పరిరక్షించుకోవాలని ఎక్స్ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలందరూ అప్రమత్తంగా పాల్గొనాలని సూచించారు.ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని, ఆ హక్కు కోల్పోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు పారదర్శకంగా, నిష్పాక్షికంగా వ్యవహరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా సవరణ ప్రక్రియ నిర్వహించి ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలు, వార్డులు, బూత్‌ల స్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, పేరు లేకపోయినా లేదా వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ బాధ్యతతో ముందుకు రావాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## గిరిజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, జగన్

**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా బానోత్ రాంబాబు, బానోత్ జగన్లు ఎన్నికయ్యారు. గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో వీరి ఎన్నిక జరిగింది. ఏన్కూరు మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన రాంబాబు గిరిజన సమాఖ్యలో భారత కమ్యూనిస్టు పార్టీకి –సంబంధించిన వివిధ ప్రజా సంఘాల్లో పనిచేశారు. ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాకు చెందిన జగన్ గత దశాబ్ద కాలంగా గిరిజన సమాఖ్యలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన –సమస్యల పరిష్కారం కోసం గిరిజన సమాఖ్య నేతృత్వంలో కృషి చేయనున్నట్లు తెలిపారు. రఘునాథపాలెం మండలానికి చెందిన బానోత్ నాగేశ్వరరావును జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నందిపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించిన వాటికి సోమవారం గృహ ప్రవేశం చేశారు.గ్రామానికి చెందిన పోశెట్టినూతనగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ సర్పంచ్ వారికి నూతన వస్త్రాలను అందించారు.ఆర్మూర్ నియోజక వర్గ ఇంచార్జ్ వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశం కార్యక్రమం చేపట్టమన్నారు.ఐతే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా ఐలాపూర్ గ్రామంలో ఆర్మూర్ నియోజక వర్గ ఇంచార్జ్ వినయ్ రెడ్డి కృషితో మన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామ సర్పంచ్ మీసాల లక్ష్మీ నారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదే శ్రీనివాస్,వార్డ్ మెంబర్స్ బాలకిషన్,దినేష్,నల్లూరి పోశెట్టి,మేకల సురేష్,ఐనర్ల అఖిల్,సెక్రటరీ సాయి,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మరణించిన కార్యకర్తకు అండగా నిలిచిన బీజేపి నాయకులు

## -కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన తల్లోజు ఆచారి



**కల్వకుర్తి, నేటి శుభోదయ** కల్వకుర్తి మున్సిపాలిటీ సిల్లారిపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు నాప శివ గత వారం రోజులకింద అకాల మరణం చెందారు శివకు భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు. వాళ్లను ఆదుకోవాలనే ఉద్దేశంతో సాటి బిజెపి కార్యకర్తలు నాయకులు విరాళాలు పోగేసి 60 వేల రూపాయలు జమచేశారు ఈరోజు దశదినకర్మ సందర్భంగా బిజెపి నేత మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పరామర్శించారు కార్యకర్తలు నాయకులు శివ కుటుంబానికి డబ్బులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ బోడ నరసింహ, కౌన్సిలర్ ఏనుగొండ రామకృష్ణ, సీనియర్ నాయకులు సూర్యకృష్ణ గౌడ్,నరెడ్ల శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ గుండోజు గంగాధర్,పట్టణ ఉపాధ్యక్షులు అభిగౌడ్,దేవర్ల మహేష్,హుస్సేన్,పానుగంటి శివకుమార్,రాగిపాణి కాళిదాస్, దామర్ల శేఖర్,జిల్లెల్ల శివ,అంకిఆర్ రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు జమ్మూకాశ్మీర్ పర్యటన




**న్యూఢిల్లీ, హైదరాబాద్, నేటి శుభోదయ :** పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో పర్యటిస్తున్నది.స్థాయీ సంఘం తమ అధ్యయన యాత్రలో భాగంగా బారాముల్లా జిల్లాలోని ప్రధాన పర్యాటక కేంద్రం గుల్మార్గ్ (గౌరీమార్గ్,పూల మైదానం)లో సమావేశమైంది.సంఘం ఛైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కరే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీలు ముతిలేష్ కుమార్, డాక్టర్ వీ.శివదాసన్,కే.ఆర్.ఎన్.రాజేష్ కుమార్,పర్భుబాయ్ నాగర్ బాయ్ వాసవ తదితరులతో పాటు పలువురు సభ్యులు,చమురు సంస్థల ఉన్నతాధికారులు హాజరై పలు అంశాలపై చర్చ జరిపారు.దేశం దిగుమతీ చేసుకుంటున్న క్రూడాయిల్,సహజ వాయువు,పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్ ధరల హెచ్చు తగ్గులు,వాటి స్థిరీకరణ, నియంత్రణ,కల్తీల నివారణ, వినియోగదారులకు సత్వర సేవలు వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.సరఫరాలో లోటుపాట్లు,ప్రమాదాల నివారణ, వినియోగదారులకు, నాణ్యమైన సేవలందించేందుకు అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలపై ఎంపీ రవిచంద్ర పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.ఈ సందర్భంగా అధికారులు ఎంపీ వద్దిరాజును కండువాలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపిక ప్రదానం చేశారు.

# వైరా మున్సిపల్ చైర్ పర్సన్ కాపా పనితనం బేష్



**వైరా నేటి శుభోదయ :** వైరా మున్సిపల్ పరిధిలోని శానిటేషన్ పనులు12 వార్డ్ గాంధీచౌక్ లో13వార్డు లో డ్రైనేజీ వ్యవస్థను అపరిస్కృతంగా ఉన్న సమస్యను కూడా ఆమె పరిష్కరించి అందరి మన్ననలు పొందుతున్నారు. అదే విధంగా ఆరు మరియు తొమ్మిదవ వార్డులోని ప్రజలకు దాహర్తిని తీర్చే బోరింగ్ చెత్తాచెదారంతో కప్పేసిన సంగతి మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి తమ సిబ్బందితో శుభ్రం చేసారు తక్షణమే స్పందించిన చైర్పర్సన్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలతో పాటు కాపా పనితనం బేష్ అని ప్రశంసలు అందుకున్నారు . సిబ్బంది గజ్జల శ్రీను. మున్సిపల్ సిబ్బందిని అభినందించారు.

# 9,10 వ తరగతి విద్యార్థులు

## ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోగలరు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లాలో 9,10వ తరగతులు చదువుతున్న బీసీ,ఈబీసీ విద్యార్థులు 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వం అందిస్తున్న ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న అర్హులైన విద్యార్థులు తెలంగాణ ఈ-పాస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఎంపికైన విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ తరపున రూ.4,000/- ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ అందజేయనున్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు,పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షల లోపు ఉండాలని తెలిపారు.అర్హులైన విద్యార్థులు ఆధార్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం,పాస్పోర్ట్ సైజు ఫోటో,బ్యాంకు పాస్బుక్ కాపీ,బోనాఫైడ్ సర్టిఫికెట్తో సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# అగ్రి వర్సిటీ క్వార్టర్స్లో ఉంటున్న పోలీస్ అధికారులని ఖాళీ చేయించవలసిందిగా డీజీపీ కి ఉప కులపతి వినతి



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** గత 4-5 ఏళ్ల నుంచి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని ఉన్నతాధికారుల క్వార్టర్స్ లో నివసిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులని వెంటనే ఖాళీ చేయించవలసిందిగా ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య డీజీపీని విజ్ఞప్తి చేశారు.ఆయన ఈరోజు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జిఈ సిహెచ్ విద్యాసాగర్ తో కలిసి డీజీపీతో సమావేశం అయి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.విశ్వవిద్యాలయంలో గత 60 ఏళ్ల క్రితం నిర్మించిన క్వార్టర్స్ లో విశ్వ విద్యాలయానికి చెందిన చీఫ్ వార్డెన్,రిజిస్ట్రార్,ప్రిన్సిపాల్స్,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్,డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ తదితర ఉన్నతాధికారులు ఆ క్వార్టర్స్ లోనే నివసించి విద్యార్థుల భద్రత,సంక్షేమం,క్రమశిక్షణ అంశాలను నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది.అయితే తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత విశ్వవిద్యాలయంలోని కీలక పదవులు కొంతకాలం ఖాళీ గా ఉన్నందున ఆనాటి విశ్వ విద్యాలయ యాజమాన్యం పోలీస్ అధికారుల అభ్యర్థన మేరకు క్వార్టర్స్ ని తాత్కాలికంగా కేటాయించే సమయంలోనే విశ్వవిద్యాలయం ఎప్పుడు ఖాళీ చేయమంటే అప్పుడు ఖాళీ చేస్తామన్న నిబంధనతోనే పోలీస్ అధికారులు క్వార్టర్స్ లోనికి ప్రవేశించారు.అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశ్వవిద్యాలయానికి పూర్తి స్థాయి ఉప కులపతితో పాటు రిజిస్ట్రార్,డీన్స్,డైరక్టర్స్ సహా ఎనిమిది మంది ఉన్నతాధికారులని జనవరి 2025లోనే నియమించారు.అనంతరం విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల నివాసం కోసం క్వార్టర్స్ ని ఖాళీ చేయవలసిందిగా విశ్వవిద్యాలయం పోలీస్ ఉన్నతాధికారులని కోరింది.వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో విశ్వ విద్యాలయం వారికి అనేక సార్లు నోటీసులు ఇచ్చింది.ప్రభుత్వం దృష్టికి కూడా విషయాన్ని తీసుకెళ్లారు.ఆగస్టు 2025లో నాటి డీజీపీ క్వార్టర్స్ ని తక్షణమే ఖాళీ చేసి అన్ని రకాల బకాయిలని విశ్వవిద్యాలయానికి చెల్లించవలసిందిగా నోటీసులు పంపారు.అయినా నేటి వరకూ పోలీస్ అధికారుల నుంచి ఎటువంటి స్పందనా లేదు.ఈ నెల 16వ తేదీన వ్యవసాయ శాఖ సమీక్ష సమావేశంలో ఈ అంశాన్ని ఉప కులపతి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు.వ్యవసాయ విశ్వవిద్యాలయ క్వార్టర్స్ లో ఉంటున్న పోలీస్ అధికారులని తక్షణమే ఖాళీ చేయించవలసిందిగా ముఖ్యమంత్రి తన కార్యాలయాన్ని ఆదేశించారు. అదే విషయాన్ని నేడు ఉప కులపతి,రిజిస్ట్రార్ లు నూతనంగా డిజీపీగా నియమితులైన సి.వి.ఆనంద్ ను మర్యాద పూర్వకంగా కలసి ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకొని వెళ్లారు.త్వరలోనే పోలీస్ అధికారులని విశ్వవిద్యాలయం క్వార్టర్స్ నుంచి ఖాళీ చేయిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు.

# శ్రీ కేదారేశ్వర ఆశ్రమాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు




**నిజామాబాద్, నేటి శుభోదయ :** శ్రీ కేదారేశ్వర ఆశ్రమాన్ని సందర్శించిన పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,మినరల్ చైర్మన్ ఈరవత్రి అనిల్,డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి,ఆర్మూర్ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి,ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్పొరేషన్ చైర్మన్లు సందర్శించారు.కేదారేశ్వర ఆశ్రమం గొప్ప చరిత్ర గల ఆశ్రమని సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ సనాతనమైన ధర్మాన్ని పరిరక్షిస్తూ ప్రతిరోజు అన్న ప్రసాదం అందిస్తూ ఎంతో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు......కేదారేశ్వర ఆశ్రమం అభివృద్ధికి తాము ఎప్పుడూ ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి అన్నారు....ప్రతిరోజు ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ అనేక రాష్ట్రాల్లో భక్తులను పెంపొందిస్తూ గొప్ప ఆశ్రమంగా వెలుగొందుతుందని వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు......కేదారేశ్వర ఆశ్రమం తరుపే జరిగే కార్యక్రమాలను రాములు మహారాజు ఈ సందర్భంగా వివరించారు.గో సంరక్షణ,వృద్ధులకు వృద్ధాశ్రమం,నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు,ప్రతిరోజు అన్న ప్రసాదం అందించడం,ఆధ్యాత్మిక కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి ఒక్కరు ఈ ఆశ్రమ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విచ్చేసిన ఆత్మీయ అతిథులను కేదారేశ్వర ఆశ్రమం తరఫున ట్రస్టు సభ్యులు అడ్వకేట్ సాయి కృష్ణా రెడ్డి,బంగారు సాయి రెడ్డి,బిల్లా రామ్మోహన్ లు అతిథులను ఘనంగా సన్మానించారు.

# భువనగిరి జిల్లాలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్కు ఘన స్వాగతం



**షాద్నగర్, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు వరంగల్లో నిర్వహించిన పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి వెళ్తున్న సందర్భంగా, భువనగిరి జిల్లాలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్కు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కూడా పాల్గొన్నారు. యాదాద్రి – భువనగిరి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి, బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వేముల అశోక్, గౌతమ్ రావు, డా. కాసం వెంకటేశ్వర్లు, గూడూరు నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు నితిన్ నబీన్కు పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీలను పటిష్ఠం చేయడం ద్వారా పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత విస్తరింపజేయవచ్చనీ అభిప్రాయపడ్డారు.జాతీయ అధ్యక్షుడి పర్యటన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురికివాడల్లో పోలియో చుక్కల పంపిణీనీ పర్యవేక్షించిన రాష్ట్ర పరిశీలకులు

**నిజామాబాద్, నేటి శుభోదయ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా గృహ సందర్శన ద్వారా ఇంటింటికి వెళ్లి బూతు వద్ద పోలియో చుక్కలను వేయించని చిన్నారుల కోసం సోమవారం ఇంటి వద్ద పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిజామాబాద్ నగరంలోని వినాయక నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో పూలాంగ్ బ్రిడ్జి పక్కన ఉన్న మురికివాడలో రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ సి.వెంకటరమణ పర్యవేక్షించి ప్రతి చిన్నారికి పోలియో చుక్కల మందును ఈరోజు మరియు మంగళవారం అర్హులైన వారందరికీ అందించాలన్నారు.పల్స్ పోలియో కార్యక్రమంపై లబ్ధిదారులకు అడిగి తెలుసుకున్నారు.చిన్నారులకు పోలియో చుక్కలు వేయించిన తర్వాత వేసే మార్కింగును పరీక్షించారు.ఈ సందర్భంగా వారి వెంట స్థానిక పట్టణారోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిల్,జిల్లా వ్యాధి నిరోధక




టికాల అధికారి డాక్టర్ అశోక్,డిహెచ్ఇలు వేణుగోపాల్,వెంకటేశ్వర్లు,హెచ్ఈఓ వెంకట్ రవి,వినోద్ ఆశా కార్యకర్త,నర్సింగ్ వాలంటీర్లు ఉన్నారు.

# జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

**- భద్రాచలం ఎమ్మెల్యే డా. వెంకట్రావు. - ఘనంగా టియుడబ్ల్యుజె (ఐజెయూ) భద్రాచలం డివిజన్ మహాసభ.**

**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :** సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని రాఘవ నిలయం ( రెడ్డి సత్రం) నందు జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె – ఐజెయూ) భద్రాచలం డివిజన్ మహాసభ ఆ యూనియన్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. వి. రమణారెడ్డి,జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జునుమాల రమేష్ ల సమక్షంలో సభాక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిజం రంగంలో పనిచేస్తున్న విలేకరుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమ కార్యక్రమాల అమలుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం యూనియన్ భద్రాచలం డివిజన్ మహాసభ జరిగింది. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులను ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఎల్. శ్రీహరి కుమార్ ,కార్యదర్శిగా



జయరాం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు, పలువురు ప్రముఖులు, భద్రాచలం డివిజన్ లోని మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ లో యూనియన్ పటిష్టతకు శక్తివంచన లేకుండా కార్యవర్గం కృషి చేయాలని సూచించారు.

# జూలై 2న నిజామాబాద్‌లో విదేశీ ఉద్యోగ, భారీ జాబ్ మేళా

**నిజామాబాద్, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రభుత్వ ఉపాధి,శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధి కార్యాలయం నిజామాబాద్,తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (TOMCOM) సంయుక్త ఆధ్వర్యంలో విదేశీ ఉద్యోగ మేళా,భారీ జాబ్ మేళాను జూలై 2వ తేదీ (గురువారం) ఉదయం 9.00 గంటలకు జనార్ధన్ గార్డెన్స్,వర్ని చౌరస్తా,నాగారం రోడ్,నిజామాబాద్ నందు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి విజేత వేల్పుల తెలిపారు.ఈ ఉద్యోగ మేళాలో దేశీయ సంస్థలతో పాటు విదేశీ ఉద్యోగాల కోసం TOMCOM ద్వారా విదేశీ ఉద్యోగాలు జర్మనీ,న్యూజీలాండ్,ఇజ్రాయెల్,దుబాయ్, కువైట్,ఒమాన్,ఖతర్ –దోహ,మలేషియా తదితర దేశాలలో వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల కోసం అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి.ఇతర దేశాల ఉద్యోగాల కొరకు స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉంటుంది.కావున నిరుద్యోగులందరు ఇట్టి అవకాశన్ని సద్వినియోగం చేసుకొనగలరు.ఇంజినీరింగ్,నిర్మాణ రంగం,హాస్పిటాలిటీ,హెల్త్‌కేర్,నర్సింగ్,తయారీ పరిశ్రమ,డ్రైవింగ్,ఎలక్ట్రికల్,ప్లంబింగ్,వెల్డింగ్,ఫిట్టర్,మెషినిస్ట్,హౌస్‌కీపింగ్,సెక్యూరిటీ, ఫుడ్ & బెవరేజెస్,రిటైల్ ఇతర విభాగాలలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయి.విదేశీ ఉద్యోగాల కొరకు జీతం నెలకు 65,000 నుండి 3,80,000 వరకు ఉంటుంది.లోకల్ ఉద్యోగాలు నిజామాబాదు,ఆర్మూర్,డిచిపల్లి,వరంగల్,కరీంనగర్,విజయవాడ,హైదరాబాద్ తదితర ప్రదేశాలలో కలవు.జీతం 15,000 నుండి 35,000 వరకు ఉంటాయి.10వ తరగతి,ఇంటర్మీడియట్,ఐటీఐ,డిప్లొమా,డిగ్రీ,బీ.టెక్,ఎం.టెక్,ఎంబీఏ,పీజీ ఇతర అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.అభ్యర్థులు తమ బయోడేటా,విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు,ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ (ఉన్నవారు),పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకుని ఉదయం 9.00 గంటలకు వేదికకు హాజరు కావాలని సూచించారు.విదేశీ ఉద్యోగాలపై ఆసక్తి



కలిగిన అభ్యర్థులకు TOMCOM ద్వారా ఉద్యోగ అవకాశాలతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్, తదుపరి ప్రక్రియపై పూర్తి సమాచారం అందించబడుతుందని తెలిపారు.కావున జిల్లాలోని నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి విజేత వేల్పుల ఒక ప్రకటనలో కోరారు.

# గంజాయి రవాణా చేయటం, అమ్మడం నేరం : సి. ఐ. గోపాల కృష్ణ

**చింతూరు, నేటి శుభోదయ :** గంజాయి అమ్మటం, సేవించటం, వారికి సహాకరించటం నేరమని చింతూరు సీఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు.సోమవారం మల్లెతోట గిరిజన ప్రజలకు గంజాయి పై అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి అమ్మకానికి, రవాణాకి సంబంధించి సంపాదించిన ఆస్తులపై ప్రభుత్వం జప్తు నిర్వహిస్తుందని సీఐ పేర్కొన్నారు. రోడ్డు భద్రత గూర్చి వివరించారు.పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏ.ఎస్.పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు ప్రతి గ్రామాన నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు .యువతను ఉద్దేశించి ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ దుర్వ్యసనాల గూర్చి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. బహిరంగంగా మద్యం





సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చొని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాల బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, మల్లెతోట ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ తో యస్ ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత చదువులు చదవాలి

## - మాదినేని నాగ రాణి

**వైరా, నేటి శుభోదయ :** వైరా 13వ వార్డు లో నిరుపేద కుటుంబంకు చెందిన బోగి అనిల్ కుమార్ త్రివేణి దంపతలు పేద కుటుంబం కావటం తోగవర్నమెంట్ కాలేజీలోమొదటిసంవత్సరంచదువుతున్న భోగి శ్రావ్య కాలేజీ బ్యాగ్ నోట్ బుక్స్ కావాలి అని అడిగారు. ఆ పాపకి కాలేజీ బ్యాగ్ తో పాటు నోట్ బుక్స్ మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ద్వారా సంఘ సేవకురాలు మాదినేని నాగరాణి ఆధ్వర్యంలో అందించడం జరిగింది. భోగి



శ్రావ్య చక్కగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు గతంలో కూడా మేడిద సుబ్బయ్య ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించమని ఇక ముందు ముందు కూడా అందిస్తామని కూడా ఆమె సందర్భంగానాగ రాణి తెలిపారు.

# కాకునూరులో ఘనంగా టీఆర్ఎస్ జెండా పండుగ

**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ సీమల రమేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు పార్టీ జెండాకు వందనం చేసి, పార్టీ ఆవిర్భావ లక్ష్యాలు, తెలంగాణ అభివృద్ధిలో పార్టీ పాత్రను కార్యకర్తలకు వివరించారు.ఈ సందర్భంగా సీమల రమేష్ కురుమ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి




కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడమే ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగన్న గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఇమామ్, అంజన్న చారి, మోటే పర్వతాలు, సాకలి శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యువతలో మార్పు తీసుకురావాలి

**హైదరాబాద్, నేటి శుభోదయ :** హైదరాబాద్ ఘట్‌కేసర్ లోని (విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) కాలేజీలో సోమవారం జరిగిన వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాన్ క్లేవ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీ తెలంగాణ పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు కుమారుడు తాండ్ర వినీత్ రావు పాల్గొని, జాతీయ అధ్యక్షులను కలవడం విశేషం.యువత భాగస్వామ్యంతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే 'వికసిత్ భారత్' లక్ష్యాలపై ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.




# ప్రజావాణికి(108)ఫిర్యాదులు

**రంగారెడ్డి, నేటి శుభోదయ :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (108) ఫిర్యాదులు అందాయి.



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి,అదనపు కలెక్టర్ చంద్రారెడ్డితో కలిసి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ..ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ–20,ఇతర శాఖలు –88,మొత్తం దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంత రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
మంగళవారం | హైదరాబాద్
30 - 06 - 2026
www.netisubhodaya.com


# అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండల కేంద్రంలోని (బస్సుస్టాండ్) లో పల్స్ పోలియో ప్రారంభించిన తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్.పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడా లని తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని డాక్టర్ స్నేహ,లత, ఏ ఎన్ ఎం సునీత లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి.పల్స్ పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఒక ఎంతో ముఖ్యమైన కార్యక్రమం.భారతదేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయి..ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతాం. తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే – ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలి...మన పిల్లల పట్ల ఇది మన బాధ్యత మాత్రమే కాదు – ఒక సామాజిక బాధ్యత కూడా..ప్రభుత్వం మరియు ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని ఎంతో విస్తృతంగా చేపడుతోంది.ప్రభుత్వ హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, బస్ స్టేషన్లు, కాలనీలు ఇలా ప్రతి చోట కూడా పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారు.పోలియోని పూర్తిగా నిర్మూలించాలంటే –మనం అందరం కలిసి పనిచేయాలి..ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై బిఎల్ఏ లకు అవగాహన కార్యక్రమం

## - బీజేపీ కుట్రను కాంగ్రెస్ ఏజెంట్లు తిప్పికొట్టాలి




**నిజామాబాద్, నేటి శుభోదయ :** నందిపేట్ మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం సోమవారం నందిపేటలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతిరెడ్డి లు పాల్గొన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లకు ఎన్నికల ప్రక్రియ, ఓటరు జాబితా సవరణలు, ఓటర్ల హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థలో బిఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రీయను నిశితంగా పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా,అనర్హమైన పేర్లను గుర్తించేలా బిఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బీజేపీ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని,అలాంటి కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో బిఎల్ఏల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంతో పాటు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతను కాపాడేందుకు ప్రతి బిఎల్ఏ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ లు వినయ్ రెడ్డి, సునీల్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్‌లో బీజేపీ శక్తి ప్రదర్శన

## - ఖమ్మం నుంచి భారీగా తరలిన నాయకులు




**ఖమ్మం, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలంగాణ పర్యటన సందర్భంగా వరంగల్‌లో సోమవారం నిర్వహించిన పార్టీ సమావేశాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ కమిటీల విస్తరణ, ప్రజా సమస్యలపై ఉద్యమాల కార్యాచరణ, రానున్న ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై జాతీయ నాయకత్వం పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేసింది.ఈ కార్యక్రమాలకు ఖమ్మం జిల్లా నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు వరంగల్‌కు తరలి వెళ్లి సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రుద్ర ప్రదీప్, నాయకులు అంజయ్య, మేకల నాగేందర్, వీరవల్లి రాజేష్‌తో పాటు జిల్లా, మండల స్థాయి నాయకులు కూడా పెద్ద ఎత్తున హాజరయ్యారు.సమావేశంలో జాతీయ అధ్యక్షుడు నీతిన్ నబిన్ పార్టీని గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని, ప్రతి బూత్‌ను విజయానికి కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు.ఖమ్మం జిల్లా నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జిల్లా బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణలో పార్టీ సంస్థాగత విస్తరణకు వరంగల్ సమావేశాలు కొత్త ఊపునిచ్చాయని, రానున్న ఎన్నికల్లో బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేసే కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు నాయకులు వెల్లడించారు.

# వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా (సిపి)ఎన్. శ్వేత ఐపీఎస్

## - రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**వరంగల్, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రభుత్వం సోమవారం 12 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. సైబరాబాద్‌కు కొత్త ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌ను, వరంగల్‌కు కొత్త పోలీస్ కమిషనర్‌ను నియమించడంతో పాటు, తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఐదు డీఐజీ జోన్ల అదనపు బాధ్యతలను సీనియర్ అధికారులకు అప్పగించింది. సాధారణ పరిపాలన శాఖ జారీ చేసిన జీవో 931 ద్వారా నోటిఫై చేయబడిన ఈ బదిలీల లక్ష్యం, కీలక ఖాళీలను భర్తీ చేయడం మరియు రాష్ట్రవ్యాప్తంగా పోలీసు పరిపాలనను బలోపేతం చేయడం.

**సైబరాబాద్ ట్రాఫిక్‌కు కొత్త చీఫ్ నియమితులయ్యారు**

కీలక పోస్టింగ్‌లలో ఒకటైన, వరంగల్ పోలీస్ కమిషనర్, ఐపీఎస్ అధికారి (2011 బ్యాచ్) సున్‌ప్రీత్ సింగ్‌ను సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్)గా బదిలీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆయనకు జోన్–III (రాజన్న) డీఐజీగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు.

**ఎన్ శ్వేత వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమితులయ్యారు**

హైదరాబాద్ నగర ఉత్తర జోన్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్)గా పనిచేస్తున్న ఎన్. శ్వేత, ఐపీఎస్ (2012 బ్యాచ్),వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా (సిపి) నియమితులయ్యారు. ఈమె బాధ్యతలు చేపట్టడానికి ముందు హైదరాబాద్ నగర ఉత్తర మండల (నార్త్ జోన్) జాయింట్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. సున్‌ప్రీత్ సింగ్ స్థానంలో వరంగల్ కొత్త పోలీస్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఆమె జోన్–IV (భద్రాద్రి) డీఐజీగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తారు.



# బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేసినా స్పందన లేదంటూ మంథని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన

## - సమాచారం ఇచ్చిన వారి వివరాలు లీక్ చేస్తున్నారంటూ సీతంపేట సర్పంచ్ భర్త ఆరోపణ

**మంథని, నేటి శుభోదయ :** గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై పలుమార్లు సమాచారం అందించినప్పటికీ ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తూ ముత్తారం మండలంలోని సీతంపేట సర్పంచ్ భర్త ఇండ్ల సదయ్య సోమవారం ఎక్సైజ్ సీఐ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజల సౌకర్యార్థం అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలనే ఉద్దేశంతో పలుమార్లు ప్రొహిబిషన్ సీఐకి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని తెలిపారు. అయితే అధికారులు స్పందించడమే కాకుండా, సమాచారం గోప్యంగా ఉంచాల్సిన బాధ్యతను విస్మరించి, ఫిర్యాదు చేసిన వారి వివరాలను సంబంధిత వైన్ షాపు నిర్వాహకులకు చేరవేస్తున్నారని ఆరోపించారు.ఎన్నిసార్లు ఫోన్ చేసినా సంబంధిత సీఐ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, దీంతో ఫిర్యాదులు చేసే వారిలో భయాందోళనలు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వారిపైనే కక్షసాధింపు చర్యలకు అవకాశం ఏర్పడుతోందని పేర్కొన్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించి, ఫిర్యాదు చేసిన వారి గోప్యతకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.




# బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌పై జాతీయ అధ్యక్షుడి దృష్టికి పొంగులేటి


- రాష్ట్ర నాయకులతో సమావేశమైన నితిన్ నబిన్
- మెగా ఫుడ్ పార్క్ అంశంపై ప్రత్యేక చర్చ, సమగ్ర దర్యాప్తుకు విజ్ఞప్తి




**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో 'వికసిత్ భారత్ @2047' లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో, నిస్వార్థ సేవతో పనిచేయాలని బీజేపీ జాతీయ సహ ఇన్‌చార్జి (తమిళనాడు, కర్ణాటక), మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాంపల్లిలోని తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రధాని మోదీ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్ వీక్షణ కార్యక్రమంలో ఆయన పార్టీ అగ్రనేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం, సేవాదృక్పథం, వినూత్న ఆవిష్కరణలు, సాంస్కృతిక వారసత్వం, దేశ నిర్మాణం తదితర అంశాల కలయికతో ప్రధాని మోదీ కొనసాగిస్తున్న మన్ కీ బాత్ కోట్లాది మంది భారతీయులకు నిరంతరం స్ఫూర్తినిస్తోందని కొనియాడారు. దృఢమైన, సంపన్నమైన, స్వావలంబనతో కూడిన నవ భారత నిర్మాణానికి ఈ స్ఫూర్తితోనే ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ రాష్ట్ర సహ ఇన్‌చార్జి అభయ్ పాటిల్ , రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మ, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.అనంతరం సంస్థాగత కార్యక్రమాలపై సమీక్షించేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నితిన్ నవీన్‌కు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి సంప్రదాయబద్ధంగా శాలువా కప్పి, పూలగుచ్ఛం అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కీలక పర్యటన రాష్ట్రంలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తుందని, అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ డైనమిక్ నాయకత్వంలో 'వికసిత్ తెలంగాణ – వికసిత్ భారత్' దార్శనికతతో నిరంతరం శ్రమిస్తున్న పార్టీ శ్రేణులకు నితిన్ నవీన్ మార్గదర్శకత్వం ఎంతగానో ఉపకరిస్తుందని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆయన జరిపే సమావేశాలు సంస్థాగతంగా బీజేపీకి నూతన జవసత్వాలను అందిస్తాయని డాక్టర్ పొంగులేటి వెల్లడించారు.

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పై. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, నిర్ణీత గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వివరాలు సమీక్షించారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందివ్వాలని ఆదేశించారు. బీఎల్ఓ లు మాత్రమే ఫారాలు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. బీఎల్ఓ లు తప్పనిసరిగా టీ షర్ట్, క్యాప్, బ్యాగ్, ఐడీ కార్డులు ధరించాలని తెలిపారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి 'హెల్ప్ డెస్క్' లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ యాప్ వినియోగించేందుకు అధికారం కేవలం బీఎల్ఓ లకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్ల నుంచి తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం డిటి అన్సారీ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620